జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...

జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

న్యూస్ ఈజ్ రైట్

6-2-29/3/12, 3వ అంతస్తు, దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004

వివరాలకు సంప్రదించండి : 8886022523



సంపుటి 5 సంచిక 84 | హైదరాబాద్, జనవరి 15 శనివారం 2022 | 8 పేజీలు | వెల : 5.00







# కేంద్ర బడ్జెట్ కు ముహూర్తం ఖరారు...

## రెండు విడతలుగా పార్లమెంటు సమావేశాలు

ఢిల్లీ : కేంద్ర వార్షిక బడ్జెట్ కు సమయం ఆసన్నమైంది. జనవరి 31 నుంచి పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానుండగా, ఫిబ్రవరి 1న బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెడతారు. జనవరి 31 ఉభయ సభలను ఉద్దేశంచి రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ప్రారంభ ఉపన్యాసం చేయనున్నారు. కాగా, బడ్జెట్ సమావేశాలు రెండు విడతల్లో నిర్వహించనున్నారు. తొలి విడతలో జనవరి 31 నుంచి ఫ్రిబవరి 11 వరకు... రెండో విడతలో మార్చి 14 నుంచి ఏప్రిల్ 8 వరకు సభా సమావేశాలు జరుగుతాయి. మార్చి 18న హోలి సందర్భంగా పార్లమెంటు సమావేశాలు జరగవు. ఈ మేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి ప్రకటన విడుదల చేశారు. కాగా, పార్లమెంటులో 400 మంది సిబ్బంది కరోనా సోకడంతో, పార్లమెంటు సమావేశాల కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభ చైర్మన్ వెంకయ్యనాయుడు సమీక్ష జరిపారు. కరోనా మార్గదర్శకాలు తప్పని సరిగా పాటిస్తూ, సమావేశాలు నిర్వహించాలని నిర్ణయించారు.



## భాజపాకు 4 గంటల్లో...

# ఐదుగురు ఎమ్మెల్యేలు బైబై..

## సైకిల్ ఎక్కి రయ్ రయ్.. రసవత్తరంగా యూపీ రాజకీయం!

ఉత్తర్‌ప్రదేశ్ : ఉత్తర్‌ప్రదేశ్‌లో రాజకీయం రసవత్తరంగా ఉంది. ఓవైపు ఒపీనియన్ పోల్స్, సర్వేలు.. మరోసారి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని భాజపా అధికారంలోకి వస్తుందని చెబుతున్నాయి. కానీ మరోవైపు భాజపా నుంచి సమాజ్‌వాదీ పార్టీలోకి రోజురోజుకు వలసలు పెరిగిపోతున్నాయి. 4 గంటల వ్యవధిలో ఏకంగా ఒక మంత్రి సహా నలుగురు భాజపా ఎమ్మెల్యేలు అఖిలేశ్ యాదవ్ చెంతన చేరారు.

(మిగతా 2లో..)






## తెలంగాణలో పెరుగుతున్న కోవిడ్ రెకవరీ రేటు..

హైదరాబాద్: తెలంగాణలో కోవిడ్ వ్యాప్తి పెరుగుతోంది. అయితే అదే స్థాయిలో రికవరీ రేటు కూడా ఉండటం కొంత వరకు గుడ్‌న్యూస్ అనే చెప్పాలి. ఇక తెలంగాణలో కొత్తగా 24 గంటల వ్యవధిలో 68,525 శాంపిల్స్ టెస్ట్ చేయగా 2,398 మందికి వైరస్ సోకినట్లు తేలింది. ఫలితంగా మొత్తం పాజిటివ్ కేసుల సంఖ్య 7,05,199కి చేరింది. కోవిడ్ కారణంగా ముగ్గురు మృతిచెందారు. దీంతో రాష్ట్రంలో మొత్తం కరోనా మృతుల సంఖ్య 4,052కి చేరింది. కొత్తగా 24 గంటల వ్యవధిలో 1,181 మంది వైరస్ బారి నుంచి కోలుకున్నారు. కొత్తగా కోలుకున్నవారితో కలిపి రాష్ట్రంలో మొత్తం రికవరీల సంఖ్య 6,79,471కి చేరింది. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 21,676 యాక్టివ్ కేసులున్నాయి. నేటివరకు రాష్ట్రంలో 3,05,20,564 శాంపిల్స్ (మిగతా 2లో..)

## పౌరాణిక వాచస్పతి మల్లాది చంద్రశేఖర శాస్త్రి శివైక్యం..



హైదరాబాద్ : ప్రముఖ పండితుడు, పురాణ ప్రవచకులు పౌరాణిక వాచస్పతి మల్లాది చంద్రశేఖర శాస్త్రి (96) తుదిశ్వాస విడిచారు. వృద్ధాప్య సమస్యలతో మల్లాది చంద్రశేఖర శాస్త్రి హైదరాబాద్‌లోని స్వగృహంలో కన్నుమూసినట్లు ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం తెలిపారు. పౌరాణిక వాచస్పతి చంద్రశేఖర శాస్త్రి ఉగాది పండుగ సమయంలో పంచాగం శ్రవణం చేసేవారు. ఆయన స్వరంలోని మాధుర్యం, రామాయణ, భారత, భాగవతాలపై ఆయనకున్న పట్టు కారణంగా పురాణ ప్రవచన ప్రముఖులలో ఆయన ప్రత్యేకమైన పేరు గడించారు. తన 15వ ఏట నుంచి ప్రవచన యజ్ఞం ప్రారంభించారు. 87 ఏళ్ల నుంచి ఇప్పటి వరకు ఉపన్యాసం, హరికథ, నాటకం, పురాణం కలిపి శ్రోతలను ఆకట్టుకునే విధంగా పురాణ ప్రవచనం చేయడంలో మల్లాది చంద్రశేఖర శాస్త్రి సుప్రసిద్ధులు. దక్షిణమూర్తి దంపతులకు 1925 ఆగస్టు 28న దక్షిణమూర్తి దంపతులకు క్రోసూరు హసనబడా గ్రామంలో ఆయన జన్మించారు. పురాణ ప్రవచనాలలో ఆయనకు ఆయనే సాటి. భద్రాచలం శ్రీ సీతారామ కల్యాణ వేడుకల ప్రత్యక్ష వ్యాఖ్యానాలలో ఆయన ఉషశ్రీగారితో కలిసి పాల్గొన్నారు. మల్లాది చంద్రశేఖర శాస్త్రి భారతము ధర్మసుక్ష్మ దర్శనము, క్రుష్ణలహరి (సేచ్చాంధ్రానువాదము), రామాయణ రహస్య దర్శిని గ్రంథాలను రచించారు. వేదాలు, శ్రౌతస్మార్త, వ్యాకరణతర్క వేదస్త సాహిత్యాలను సైతం మల్లాది శాస్త్రి పఠించారు.


## బిపిన్ రావత్ హెలికాప్టర్ ప్రమాదంపై వెలువడిన నివేదిక..




ఢిల్లీ: హెలికాప్టర్ ప్రమాదంపై త్రివిధ దళాల కోర్టు ఆఫ్ ఎంక్వైరీ నివేదికను వెల్లడించింది. ఈ నివేదికలో పలు కీలక విషయాలను బయట పెట్టింది. ఈ ప్రమాదంలో ఎలాంటి కుట్ర కోణం లేదని తేల్చింది. సాంకేతిక సమస్యల కారణంగానే హెలికాప్టర్ కూలిపోయిందని తెలిపింది. కేవలం వాతావరణంలో వచ్చిన మార్పులే ఈ ప్రమాదానికి కారణమని వెల్లడించింది. సిడిఎస్ జనరల్ బిపిన్ రావత్ సహా 14 మంది మృతి చెందిన హెలికాప్టర్ ప్రమాదంపై దర్యాప్తు అనంతరం ప్రాథమిక సమాచారం వెలుగులోకి వచ్చిందని భారత వైమానిక దళం ఈ వివరాలను తెలిపింది . 2021 డిసెంబర్ 8న జరిగిన హెలికాప్టర్ క్రాష్‌పై ట్రై-సర్వీస్ ఇన్వెస్టిగేషన్ దాని ప్రాథమిక ఫలితాలలో ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌ను విశ్లేషించిందని తెలిపింది. ఈ హెలికాప్టర్ ప్రమాదానికి మెకానికల్ వైఫల్యం, కుట్ర లేదా నిర్లక్ష్యం కారణం కాదని పేర్కొంది. ప్రాథమిక ఫలితాల ప్రకారం.. లోయలో వాతావరణ పరిస్థితులలో అనూహ్య మార్పు వచ్చింది. (మిగతా 2లో..)

## ఎం1 కేటగిరి, ప్యాసింజర్ వాహనాల్లో ఆరు

# ఎయిర్ బ్యాగ్స్ తప్పకుండా ఉండాల్సిందే



ఢిల్లీ:ప్రస్తుతం రోడ్డు ప్రమాదాలు ఎక్కువైపోతున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఓ కీలక నిర్ణయం తీసుకుంది. వాహనాలు నడిపే వారి కోసం తీపి కబురు అందించింది. ఫోర్ వీలర్, ప్యాసింజర్ వాహనాల్లో ప్రయాణించే వారి కోసం ఈ శుభవార్త అందించింది. ఎం1 కేటగిరి, ప్యాసింజర్ వాహనాల్లో ఆరు ఎయిర్ బ్యాగ్స్ తప్పకుండా ఉండాల్సిందేనని కేంద్రం తెలిపింది. దీనికి సంబంధించి ముసాయిదాకు మోడీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది.అయితే కేంద్ర సర్కార్ ఇప్పటికే డ్రైవర్‌కు, కో-ప్యాసింజర్‌కు ఎయిర్ బ్యాగ్స్ తప్పకుండా ఉండాలనే నిబంధన తీసుకువచ్చిన విషయం తెలిసిందే. అదే కో-ప్యాసింజర్‌కు కూడా ఎయిర్ బ్యాగ్స్ తప్పనిసరి రూల్ 2022 జనవరి 1 నుంచి అమల్లోకి తీసుకువచ్చింది. ఇక తాజాగా ఫోర్ వీలర్‌కు ఆరు ఎయిర్ బ్యాగ్స్ తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధనకు ఆమోదం తెలిపింది కేంద్ర ప్రభుత్వం. ప్యాసింజర్‌ల భద్రత నేపథ్యంలో ఈ ఎయిర్ బ్యాగ్స్ నిబంధన తీసుకువచ్చింది కేంద్రం. ఈ మేరకు కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ట్వీట్ చేశారు. ఈ ఎయిర్ బ్యాగ్స్ ఉండటం వల్ల వాహనంలో వెనుక కూర్చున్న ప్రయాణికులకు భద్రత ఉంటుంది. 8 మంది వరకు ప్రయాణించే ఫోర్ వీలర్ వాహనంలో ఈ ఎయిర్ బ్యాగ్స్ ఉంటే భద్రత ఎక్కువగా ఉంటుందని ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. ఎం1 వాహన కేటగిరిలో నాలుగు అదనపు ఎయిర్ బ్యాగ్స్ ఉండేలా చర్యలు చేపట్టింది కేంద్రం.

## పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు..

# సంక్రాంతి శుభాకాంక్షలు



సంక్రాంత్రి పండుగ సందర్భంగా నేడు ప్రజాపాలన కార్యాలయానికి శెలవు. కావున రేపు పత్రిక వెలువడదు. పున:దర్శనం సోమవారం.

-ఎడిటర్


PAY BACK TO SOCIETY — SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ఐదుగురు ఎమ్మెల్యేలు బైబై..

(మొదటి పేజీ తరువాయి)

దీంతో భాజపాలో గుబులు మొదలైంది. అసలు ఈ వలసలకు కారణమేంటి?

వలసల పర్వం..

మంగళవారమే.. యోగి ఆదిత్యనాథ్ సర్కార్‌లోని కేబినెట్ మంత్రి స్వామి ప్రసాద్ తన పదవికి రాజీనామా చేసి అఖిలేశ్ యాదవ్ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. అది జరిగిన గంటల వ్యవధిలోనే మరో నలుగురు ఎమ్మెల్యేలు సమాజ్‌వాదీ పార్టీ బాట పట్టారు. రోషన్ లాల్ వర్మ, బ్రిజేష్ ప్రజాపతి, భగవతి సాగర్, వినయ్ శాక్య తాము రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వీరంతా స్వామి ప్రసాద్ మౌర్యకు సన్నిహితులే.స్వామి ప్రసాద్ మౌర్య ఓబీసీ వర్గానికి చెందిన బలమైన నాయకుడు. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. బహుజన్ సమాజ్ పార్టీ నుంచి 2016లో ఆయన భాజపాలో చేరారు. అప్పటి నుంచి అఖిలేశ్ యాదవ్ పార్టీకి ఓబీసీ ఓటర్లను దూరం చేసే ప్రణాళికల్లో ముఖ్యపాత్ర పోషించారు మౌర్య.ఇప్పుడు రాజీనామా చేసిన నలుగురు ఎమ్మెల్యేల్లో ముగ్గురు మౌర్యలానే బీఎస్పీ నుంచి భాజపాకు చేరారు. ఇప్పుడు సమాజ్‌వాదీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

అదే కారణం..

తాను రాజీనామా చేయడానికి దళితులపై భాజపా చిన్నచూపు వైఖరే కారణమని మౌర్య రాజీనామా పత్రంలో పేర్కొన్నారు.

## బిపిన్ రావత్ హెలికాప్టర్ ప్రమాదంపై వెలువడిన నివేదిక..

(మొదటి పేజీ తరువాయి)

దీని కారణంగా హెలికాప్టర్ మేఘాలలో కూరుకుపోయి కూలిపోయింది. మేఘాల కారణంగా పైలట్ కంగారు పడి హెలికాప్టర్ అదుపు తప్పి నేలను ఢీకొట్టింది.ప్రమాదానికి గల కారణాలను తెలుసుకోవడానికి దర్యాప్తు బృందం అందుబాటులో ఉన్న సాక్షులందరినీ విచారించింది. ఇవే కాకుండా ఫ్లైట్ డేటా రికార్డర్, కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లను విశ్లేషించారు. దాని ఫలితాల ఆధారంగా, కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీ కొన్ని సిఫార్సులు చేసింది. అవి సమీక్షించబడుతున్నాయి.

అదుపులో ఉన్న తర్వాత కూడా హెలికాప్టర్ కుప్పకూలింది

ఎయిర్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ వీఆర్ చౌదరి, ఎయిర్ మార్షల్ మన్వేంద్ర సింగ్ నేతృత్వంలోని ట్రై-సర్వీసెస్ ఇన్వెస్టిగేషన్ టీమ్ ఈ ప్రమాదానికి గల కారణాలను అధికారికంగా వెల్లడించింది. జనవరి 5న ఆయన రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు విచారణలో వెల్లడైన అంశాలను తెలియజేశారు. తమిళనాడులోని కూనూర్‌లో కుప్పకూలిన హెలికాప్టర్ పూర్తిగా పైలట్ ఆధీనంలో ఉన్నట్లు సమాచారం. కానీ మేఘాల కారణంగా అది అతని ఆధీనంలో ఉన్నప్పటికీ కూలిపోయింది. ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం, అటువంటి ప్రమాదాలలో పైలట్లు లేదా సిబ్బందికి ప్రమాదం గురించి ముందుగా ఊహించలేరని వెల్లడించింది.

డిసెంబర్ 8న ప్రమాదం జరిగింది

డిసెంబర్ 8న, రావత్, అతని భార్య మధులికా రావత్, మరో 12 మంది ఆర్మీ సిబ్బంది సూలూర్ ఎయిర్‌బేస్ నుండి వెల్లింగ్టన్ ఎయిర్‌బేస్‌కు హెలికాప్టర్‌లో బయలుదేరారు. హెలికాప్టర్ గమ్యస్థానానికి చేరుకోవడానికి కొన్ని నిమిషాల ముందు సూలూరు ఎయిర్‌బేస్ కంట్రోల్ రూమ్‌కు హెలికాప్టర్‌తో సంబంధాలు తెగిపోయాయి. దీని తర్వాత హెలికాప్టర్ కుప్పకూలినట్లు సమాచారం. ప్రమాదానికి ముందు హెలికాప్టర్ తక్కువ ఎత్తులో ఎగురుతున్నట్లు, మేఘాల మధ్య ఉన్నట్లు స్థానికులు రికార్డు చేసిన హెలికాప్టర్ వీడియోలో తేలింది. ఈ ప్రమాదంలో బ్రిగేడియర్ ఎల్ఎస్ లిద్దర్, లెఫ్టినెంట్ కల్నల్ హర్జిందర్ సింగ్, గ్రూప్ కెప్టెన్ వరుణ్ సింగ్ సహా మరో 13 మంది మరణించారు.

## తెలంగాణలో పెరుగుతున్న కోవిడ్ రెకవరీ రేటు..

(మొదటి పేజీ తరువాయి)

టెస్ట్ చేసినట్లు వైద్యారోగ్య శాఖ తెలిపింది. కాగా కొత్తగా నమోదైన కేసుల్లో.. జీహెచ్ఎంసీ పరిధిలోనే 1233, రంగారెడ్డి192,మేడ్చల్ 191 కేసులు నమోదయ్యాయి. అయితే రాష్ట్రంలో కరోనా ఆంక్షలను ఈనెల 20 వరకు పెంచడంతో రోజువారీ కేసుల సంఖ్య కాస్త తగ్గే అవకాశం కనిపిస్తోంది. ప్రజలంతా కరోనా నిబంధనలు పాటిస్తే కేసుల సంఖ్యను అదుపులో ఉండే అవకాశముందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

ప్రయాణికుల రద్దీ.. ఆ స్పెషల్ ట్రైన్స్ పొడిగిస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటన కరోనా సీజన్, అయినా కానీ జనాలు ప్రయాణాలు మానుకోవడం లేదు. సంక్రాంతి పండుగ కావడంతో ఇప్పటికే చాలామంది సొంతూర్లకు పెళ్లిపోయారు.

## ప్రయాణికుల రద్దీ.. ఆ స్పెషల్ ట్రైన్స్ పొడిగిస్తున్నట్లు రైల్వే శాఖ ప్రకటన



హైదరాబాద్: కరోనా సీజన్, అయినా కానీ జనాలు ప్రయాణాలు మానుకోవడం లేదు. సంక్రాంతి పండుగ కావడంతో ఇప్పటికే చాలామంది సొంతూర్లకు పెళ్లిపోయారు. ముఖ్యంగా ఏపీలో సంక్రాంతి పండుగ బాగా జరపుకుంటారన్న విషయం తెలిసిందే. దీంతో వివిధ దేశాలతో పాటు దేశంలోని వేర్వేరు రాష్ట్రాలలో ఉంటున్న వారు సొంతూర్లకు క్యూ కట్టారు. ఈ క్రమంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉ ంచుకుని గుంటూరు మీదుగా నడిచే పలు ప్రత్యేక రైళ్లను ఫిబ్రవరి వరకు పొడిగించినట్లు మండల రైల్వే అధికారి గురువారం ప్రకటన విడుదల చేశారు. విశాఖపట్నం- సికింద్రాబాద్-విశాఖపట్నం(08579-08580) ట్రైన్ ను ఫిబ్రవరి 2 నుంచి 24వ తేదీ వరకు కొనసాగించనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా విశాఖపట్నం-సికింద్రాబాద్-విశాఖపట్నం (08585-08586) ట్రైన్ ను ఫిబ్రవరి 1 నుంచి 23వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. భువనేశ్వర్ నుంచి బెంగళూరు వెళ్లే రైలు(18463), బెంగుళూరు నుంచి భువనేశ్వర్‌కు వచ్చే రైలు(18464)కు అదనపు బోగీలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ప్రయాణీకులు కరోనా నిబంధనలు పాటిస్తూ.. రైళ్లలో ప్రయాణించాలని సూచించారు.

### దేశభక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో..

# లడకబజారు ముగ్గులు పోటీలు



మధిర జనవరి 14 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో లడక బజారు దేశభక్త యువజన సంఘం వారి ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి జడ్పీ చైర్మన్ శ్రీ లింగాల కమల్ రాజు పాల్గొని పోటీలలో



విజేతలయిన వారికి బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి తలుపుల శ్రీలత, ద్వి తీయ బహుమతి దాసరి లక్ష్మి జ్యోతి, తృతీయ బహుమతి తుమ్మలపూడి గీతిక అందుకున్నారు.అనంతరం ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ లింగాల మాట్లాడుతూ దేశభక్తి యువజన సంఘం ఆధ్వర్యంలో ముగ్గులు పోటీలు నిర్వహించడం అభినందనలు అదేవిధంగా వీరు ఎన్నో కార్యక్రమాలు చేస్తూ మధిర పట్నం ఏరియాల్లో ఆదర్శంగా ప్రజల అభిమానం పొందుతూ మంచి కార్యక్రమాలు ముందు ముందు ఎన్నో కార్యక్రమాలు చేయాలని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కన్సోలేషన్ బహుమతులు అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా శ్రీమతి మొండితోక నాగరాణి, అరిగె రజనీ కుమారి పాల్గొన్నారు. దేశభయువజన సంఘం భాద్యులు చెరుపల్లి శ్రీధర్, అరిగె శ్రీనివాస్, వలిశెట్టి శ్రీని వాసరవు, గుంటూరు రమణారావు, వరద రాజన్, కపిలవాయి పట్టాభి ,కనకాచారి రామాలయం చైర్మన్,దొడ్డ మురళి బత్తుల శ్రీను 18 వ వార్డు కౌన్సిలర్ రజిని పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నయ్య సుడిగాలి పర్యటన



హైదరాబాద్ 14 జనవరి ప్రజాపాలన ప్రతినిధి:తెలుగు రాష్ట్రాల్లో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి చెన్నయ్య సుడిగాలి పర్యటనఈరోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కన్వీనర్ దాసరి శేఖర్ ఆధ్వర్యంలో భద్రాచలంలోని డా బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి చైర్మన్ జి చెన్నయ్య. ఈ సందర్భంగా చెన్నయ్య మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డా బాబాసాహెబ్ అంబేద్కర్ కుల జాతి వివక్ష నిర్మూలన కోసం, బహుజనుల ఐక్యత కోసం నిరంతరం కృషి చేసి, షెడ్యూల్డ్ కులాలకు ఎస్సీ రిజర్వేషన్లను కల్పించి అన్ని రంగాల్లో అవకాశాలు కల్పించారు. కానీ రాజకీయ పార్టీలు అధికార అహంకారంతో రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ఎస్సీ వర్గీకరణ చేయాలనీ కుట్ర చేస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో బహుజనులందరు కలిసి ఓట్లతోనే బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఎస్సీ లోని 59 ఉపకులాలు అందరూ ఏకమై ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవాలని, వర్గీకరణకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు చేస్తూ బహుజన రాజ్యాధికారం సాధించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కన్వీనర్ ముడుసు జాకోబ్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బూర్గు భాస్కర్, కో కన్వినర్ పెరుమాళ్లపల్లి వెంకటేశ్వర రావు, జిల్లా కార్యదర్శి కందుల పాపయ్య, భద్రాచలం మండల అధ్యక్షుడు గుడూతి రవిబాబు, కో కన్వినర్ జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కొప్పుల ఈశ్వర్ కు సంక్రాంతి శుభాకాంక్షలు

### వెల్గటూర్ జెడ్.పి.టి.సి. బీ. సుధారాణి రామస్వామి



వెల్గటూర్, జనవరి 14 (ప్రజాపాలన ప్రతినిధి) : కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను శుక్రవారం రోజు మర్యాద పూర్వకంగా కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన వెల్గటూర్ జడ్.పి.టీ.సీ.బి.సుధారాణి రామస్వామి ఈ కార్యక్రమములో తె.రా.స మండల శాఖ అధ్యక్షులు సింహాచలం జగన్, కుమ్మరి పల్లి సర్పంచ్ సాగర్,మాజీ పార్టీ అధ్యక్షులు చల్లూరి రాంచందర్ గౌడ్, వెల్గటూర్ పట్టణ అధ్యక్షులు రంగు తిరుపతి గౌడ్, నాయకులు కూనమల్ల లింగయ్య, చుంచు మల్లేష్ తదితరులతో కలసి మంత్రికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వర్షానికి నష్టపోయిన మిర్చి రైతులను ఆదుకోవాలి: బోనకల్ మండల సిపిఐ నాయకులు



బోనకల్, జనవరి 14 ప్రజా పాలన ప్రతినిధి: అకాల వర్షంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనంద్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షం రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. చేతికి వచ్చిన ఎర్ర మిరప కల్లాలో పెట్టుకోగా అకాల వర్షానికి తడవడంతో క్వింటాకు 75 కేజీలు పైగా తాలు ఏర్పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే తెగుళ్ల తో తీవ్ర నష్టాన్ని చవిచూసిన మిర్చి రైతులు అకాల వర్షంతో పూర్తిగా మునిగారని పేర్కొన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు జక్కా నాగభూషణం, మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, రైతులు బొడ్డుపల్లి నరసింహారావు ,మన వెంకటేశ్వర్లు,పండగ కొండల రావు తదితరులు పాల్గొన్నారు.

# శబరిమలలో మకర జ్యోతి దివ్యదర్శనం



శబరిమల: శబరిమలలో భక్తులకు మకరజ్యోతి దివ్యదర్శనమిచ్చింది. పొన్నాంబలమేడు కొండల్లో జ్యోతి స్వరూపంలో అయ్యప్ప దర్శనమిచ్చారు. మకరజ్యోతిని దర్శనం వల్ల భాగ్యం కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. మకరజ్యోతి దర్శనం కోసం శబరిమల భక్తజనం తరలివచ్చింది. పంబ, పులిమేడ్, నీలికల్ ప్రాంతాల్లో జ్యోతి వీక్షణకు ఏర్పాట్లు చేశారు. శబరిమలలో కోవిడ్ నిబంధనలను అధికారులు అమలు చేస్తున్నారు. కరోనా కారణంగా పరిమిత సంఖ్యలో భక్తులకు అనుమతిచ్చారు. పంబ నుంచి సన్నిధానం వరకు అయ్యప్ప భక్తులు వేచి ఉన్నారు. ఇరుముడులతో వచ్చిన అయ్యప్పలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. మకర సంక్రాంతి రోజు జ్యోతిని దర్శించుకుంటే సాక్షాత్తు అయ్యప్పస్వామి కనపడినట్లుగా భక్తులు భావిస్తారు. అందుకనే జ్యోతికి ప్రతి ఏడాది ఎక్కువగా అయ్యప్పలు వస్తుంటారు.

## ఓం అష్టోత్తర యోగా పీఠ్ ఆధ్వర్యంలో ఘనంగా భోగి సంబరాలు



మంచిర్యాల బ్యూరో, జనవరి14, ప్రజాపాలన : భోగి పండగని పురస్కరించుకుని మంచిర్యాల పట్టణంలోని రెడ్డి కాలనీలో శుక్రవారం ఓంఅష్టోత్తర యోగా పీఠ్ ఆధ్వర్యంలో భోగి సంబరాలు నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఉదయాన్నే 5 గంటలకు స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి బోగిమంటలు వేసి,నృత్యల తో అలరించారు.పండగల గొప్పతనాన్ని అందరికి తెలియజేస్తూ, యోగ గురువు గుండా విజయ్ ఆర్యా, సభ్యులందరితో సూర్య నమస్కారాలు చేయించారు.ఈ కార్యక్రమంలో యోగా పీఠ్ అధ్యక్షుడు ముక్త వేణుగోపాల్,ప్రధాన కార్యదర్శి కోడూరి శ్రీనివాస్, యోగాపీఠ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్సైని మర్యాదపూర్వకంగా కలిసిన సర్పంచులు



బీరుపూర్, జనవరి 14 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ ఎస్సైగా లైసెట్టి శ్రీకాంత్ నియామకం కావడంతో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీ సర్పంచులు పర్యదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు.

## మధిర లో అత్యంత వైభవంగా ధనుర్మాస ఉత్సవాలు



మధిర జనవరి 14 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో వర్తక సంఘం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోశ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి దేవాలయం వర్తక సంఘం మధిర లో ఈ రోజు భోగీ పర్వదినం మరియు శ్రీ గోదా దేవి కల్యాణం సందర్భంగా చిరంజీవి లికొదుమూరి అన్వికలి ప్రత్యేక%శీ%గా శ్రీ గోదా దేవి అమ్మవారి అలంకరణ వేసి శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఆశీస్సులు పొందినారు. ఈకార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షుడు శ్రీ మాన్ కపిలవాయి జగన్మోహన్ రావు దంపతులు, వర్తక సంఘ దేవాలయ అధ్యక్షుడు వేముల తిరుపతిరావు, సామీ సతీష్ మరియు కమిటీ బృందం తదితరులు పాల్గొన్నారు

## ఎర్రుపాలెం మండల ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు....

ఎర్రుపాలెం జనవరి 14 ప్రజా పాలన ప్రతినిధి: ఎర్రుపాలెం మండల ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన మహిళా మండలి అధ్యక్షురాలు శీలం ఉమా మహేశ్వరి. ఉమా మహేశ్వరి మాట్లాడుతూ సూర్య సంక్రమణం జరిగేటపుడు సూర్యుడు ఏ రాశిలో ఉంటే ఆ సంక్రాంతి అంటారు. ఇలా ప్రతి మాసం ఒక సంక్రాంతి ఉంటుంది. సౌరమాన కాలెండరులో ప్రతినెల ఒక సంక్రాంతితో ప్రారంభమవుతుంది నవ్యాంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్టాలలో ప్రముఖంగా జరుపుకుంటారు . ఈ పండుగను పెద్ద పండుగగా ఆంధ్రులు జరుపుకుంటారు అని తెలిపారు.



మధిర శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయం నందు నిర్వహించినటువంటి జ్యోతి దర్శనం లో స్వామివారి ప్రతి రూపము కనపడినట్లు గా జ్యోతి దర్శనం జరిగినది కావున భక్తులందరూ ఈ జ్యోతి దర్శనం చేసుకొని పునీతులు కాగలరని కోరుకుంటూ ఓం శ్రీ స్వామియే శరణమయ్యప్ప


# పెను ప్రమాదం ముందు ప్రభుత్వాల ఉదాసీనత పనికిరాదు

## ప్రజలు స్వయం నియంత్రణ పాటించకపోతే ఎన్ని వేవ్ లైనారావచ్చు

**డా. యం. సురేష్ బాబు, రాష్ట్ర అధ్యక్షులు, ప్రజా సైన్సు వేదిక**

కరోనా థర్డ్‌వేవ్ దేశాన్ని చుట్టుముడుతోంది. కరోనా థర్డ్‌వేవ్ దేశాన్ని బలంగా తాకింది. ప్రతిరోజూ భారీగా కరోనా కొత్త కేసులు నమోదవుతున్నాయి. మరోవైపు ఒమిక్రాన్ వేరియంట్ కేసులు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో దేశంలోని వివిధ రాష్ట్రాలు నైట్ కర్ఫ్యూ, వీకెండ్ కర్ఫ్యూలతో పాటు కఠినమైన ఆంక్షల్నివిధిస్తేతప్ప పరిస్థితి కుదుటపడదు. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో ఇప్పటికే విద్యాలయాలకు సంక్రాంతి సెలవులు ప్రకటించారు. రెండు రాష్ట్రాలలో కేసులు పెరుగుతున్న నేపధ్యంలో విద్యాలయాల సెలవుల్ని పొడిగించే దిశగా విద్యాశాఖ అధికారులు యోచిస్తున్నారు. 17వ తేదీ నుంచి విద్యాలయాలు, కళాశాలలు తిరిగి తెర్చుకోవల్సి ఉంది. అయితే కరోనా సంక్రమణను దృష్టిలో ఉంచుకుని సెలవుల్ని పొడిగించాలనేది విద్యాశాఖ అధికారుల ఆలోచన .ప్రజల సంచారాన్ని నియంత్రించాల్సిన ప్రభుత్వాలు ఆ దిశగా ప్రయత్నించకజన సమూహాలను సంక్రాంతి పండుగ పేరుతో, సరదాలు, కోడి పందాలు, ముక్కోటి ఏకాదశి పేరుతో గుళ్ళు గోపురాలు తిరుగుతూ వైరస్ ని పెంపొందించే పనిలో ప్రజలు సూపర్ స్ప్రెడర్స్ గా తయారవుతున్నారు. రెండు రాష్ట్రాలు వేలకు వేలు బస్సులు నడుపుతూ ప్రజల సరదాలు తీరుస్తున్నారు. గత నెలలో వచ్చిన క్రిస్మస్, నూతన సంవత్సర సెలవలుమూలంగా దాదాపు పదిహేను శాతంకొత్త కేసులు వచ్చినా ఎక్కడ తగ్గేదేలాఅన్నట్లు వ్యవహరిస్తున్నారు. థియేటర్లు, గుళ్ళ గోపురాలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్, షోరూమ్ లు కిక్కిరిసి ఉంటున్నాయి. ఎక్కడ సామజిక దూరం, శానిటైజేషన్ కనిపించదు. అవన్నీనిశితంగా పరిశీలిస్తున్న ప్రభుత్వాలు చేసేదేమి లేక సమీక్షలకు పరిమితమై కాలయాపన చేస్తున్నారు.ప్రజలు స్వయం నియంత్రణ పాటించకపోతే పెను విపత్తునుచవి చూడాల్సిందే.కరోనా థర్డ్ వేవ్ ఒమైక్రాన్ శరవేగంతో విజృంభిస్తోంది! ఈ వైరస్ తీవ్రత గురించి, బూస్టర్ డోస్ యొక్క ప్రయోజనం గురించి ప్రజలకు ఎన్నో అనుమానాలు. ఒమైక్రాన్ రాకుండా ఏం జాగ్రత్తలు పాటించాలి? వస్తే ఏం చేయాలి? ఈ ప్రశ్నలకు వైద్యులిస్తున్న సమాధానాలివే!

వ్యాక్సిన్ వేయించుకుంటే కొవిడ్ వైరస్ నుంచి రక్షణ దక్కే మాట వాస్తవమే అయినా, ఈ రక్షణ డెల్టా వేరి యెంట్ వరకే పరిమితం. ఇప్పటివరకు మనం వేయించుకున్న రెండు వ్యాక్సిన్లు స్పైక్ ప్రొటీన్ లక్ష్యంగా తయారైనవి. వైరస్, కణం లోపలికి వెళ్లడానికి తోడ్పడే ఈ స్పైక్ ప్రొటీన్ ఒమైక్రాన్‌లో భిన్నంగా ఉంటుంది. కాబట్టి మునుపటి వ్యాక్సిన్లు దీన్ని అడ్డుకోలేవు. కాబట్టే కొవిడ్ సోకినా, సోకకపోయినా, వ్యాక్సిన్ వేయించుకున్నా, వేయించుకోక పోయినా.. ఎవరికైనా ఒమైక్రాన్ తేలికగా సోకే వీలుంది. ఒమైక్రాన్‌లో మిగతా వేరియెంట్ల కంటే మ్యుటేషన్లు, వ్యాప్తి చెందే వేగం ఎక్కువ.సోకితే ఏం జరుగుతుంది?ఒమైక్రాన్ సోకినా లక్షణాల తీవ్రత తక్కువగా ఉండే వీలుంది. ఫ్లూను పోలిన దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం లక్షణాలు రెండు మూడు రోజులు వేధించి తగ్గిపోవచ్చు. అయితే లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించి చికిత్స మొదలుపెట్టడం అవసరం. వ్యాక్సిన్ తీసుకోని వారిలో ఒమైక్రాన్ తీవ్రత పెరిగిపోయే అవకాశం ఉంది కాబట్టి, ఈ



కోవకు చెందినవాళ్లు మరింత జాగ్రత్తగా ఉండాలి.యాంటీబాడీల ప్రభావం ఎంత?యాంటీబాడీలతో చేకూరిన రోగనిరోధకశక్తి, టి సెల్‌తో సమకూరిన రోగనిరోధక శక్తి. ఈ రెండురకాల ఇమ్యూనిటీలు శరీరంలో ఉంటాయి. యాంటీబాడీ ఇమ్యూనిటీ, వైరస్ ను సెల్‌లోకి చొరబడనివ్వకుండా అడ్డుకుంటుంది. అయితే ఒమైక్రాన్ విషయంలో దాని స్పైక్ ప్రొటీన్ రూపం మారిపోయింది. కాబట్టి శరీరంలో ఇప్పటివరకూ ఉన్న యాంటీబాడీ ఇమ్యూనిటీని ఈ వైరస్ తప్పించుకోగలుగుతోంది. అయితే టి సెల్ ఇమ్యూనిటీని ఒమైక్రాన్ తప్పించుకోలేదు. ఈ రకమైన ఇమ్యూనిటీ కొవిడ్ వ్యాక్సిన్ల వల్ల, కొవిడ్ సోకడం వల్ల సమకూరుతుంది. ఒమైక్రాన్ సోకినా తీవ్రత పెరగకుండానే తగ్గిపోతూ ఉండడానికి కారణం ఇదే. సాధ్యమయినంత వరకు ప్రయాణాలకు దూరంగా ఉండడం. సెలవులు ఇచ్చింది సరదాలకు, పందేలకు, సినిమాలకు షికార్లకు వ్యాధిని వ్యాప్తి చేయడానికి కాదనిప్రజలు గ్రహించేంతవరకు వేవ్ లు వస్తూనే ఉంటాయి. పుణ్యక్షేత్రాలకు విఐపి లు సందర్శిస్తున్న వార్తలు మీడియా చూపకపోతే మంచిది.

# అంబర శిఖరం మన అంబేద్కర్



స్ఫూర్తి సూర్యుడు
బావ చంద్రుడు
ఆశల ధరణి

పుస్తకాల పుడమి
కొండను ఢీకొట్టే ధైర్యం
అసమానతపై గురి

పరిశోధనల సారం
పవర్ పాలిటిక్స్ కి ద్వారం
మాస్టర్ .కి, చూపిన దర్శనం

ఆలోచనకు ఆచరణకు
పొర లేని పొలికేక
నడుస్తున్న జ్ఞాన శిఖరం

కుల వ్యవస్థ కుంపటి పై
అంటరానితన అహంకారాలపై
సవాల్ చేసిన సుసంస్కర్త సూరీడు

భోగిరోజు వేసే భోగిమంట
పుస్తకాల దీపాల దారులుగా మన
ఇంట

సంక్రాంతికి వేసే కోలాట
కలయిక
బ్యాలెట్ బాక్సుల్లో సంబరాలు
అయితే,,,

కనుమ రోజు తినే కండ భోజనం
పే బ్యాక్ టు సొసైటీ కలివిడి
కావాలిగా,,,

పండితులు కల్పించిన పండగలు
కాదు
మట్టి మనుషులను మ.నీ,షులుగా
మార్చే

బాబా సాహెబ్ డాక్టర్
భీమ్రావు రాంజీ అంబేద్కర్ జననం
ప్రపంచానికె పండుగ రోజు

ఆ మహనీయుని
కాంస్య విగ్రహ ఆవిష్కరణ
మానవతకు నిజమైన
నిండు పెద్ద పండుగ
దీనిలో,,
పాలి భాగస్తులమవుదాం,,,

అంబేద్కరయ్య రధాన్ని ముందుకు
లాగు
లేకుంటే లంగరు వెయ్యి
కానీ,,,.. కానీ,,,.... కానీ,,,,,,

**మీ..**
**డాక్టర్ చొప్పర బాలకోటయ్య**
**ఆంధ్రా యూనివర్సిటీ**
**9441996119**

# నాకు అశ్రమము పెట్టాలని ఉంది

### నా జీవితం...
### నా విశ్లేషణ.....

నన్ను చాలా మంది అడుగుచున్నారు........ మీకు ఆశ్రమం పెట్టాలన్న ఆలోచన ఎందుకు వచ్చిందని....... నా అభిప్రాయాలను, ఆలోచనలను, బావాల ఘర్షణను, ఓటమి గెలుపులను మీతో పంచుకుంటున్నాను..... నేను పుట్టినది 1974 లో అయినప్పటికీ నాకు ఈ సమాజం పట్ల ఎంతో కొంత సోయి (చలనం, స్పర్శ) మొదలైంది 1995 లోనే. అంటే నా జీవిత కాలచక్రం మొదలైనది 1995 లోనే అనుకుంటాను. నా యొక్క మొదటి ప్రశ్న
నా కోసం నేను జీవించాలా?
లేక నాకు సహాయ, సహకారాలు అందిస్తున్న ఈ సమాజం కోసం, ప్రకృతి కోసం జీవించాలా?

ఈ బాధ, ఘర్షణ నన్ను మానసికంగా ఎన్నో రోజులు వేధించింది. చిన్న వయస్సు కావడం వలన ఒక నిర్ణయానికి రాలేక పోయాను. కొద్ది రోజుల్లోనే మొదలైన కారు చీకట్లు నా జీవితంలో వెలుగు నింపింది. ఈ రాజ్యం పట్ల, రాజ్యాంగంపట్ల ఒక ఆలోచన, అవగాహన, ఆవేదన మరియు ఆందోళన మొదలైనది. కులాలను, మతాలను, జాతులను, అసమానతలను మరియు హక్కులను లోతుగా అధ్యయనం చేయాలనే బలమైన కోరికతో అనేక మందితో మాట్లాడటం, చర్చించడం మొదలుపెట్టాను. మిత్రులు, గురువులు, మానవతావాదులు, ప్రజాస్వామ్యవాదులు అందించిన పుస్తకాల ద్వారా నా భవిష్యత్, నా భాధ్యతలను నిర్ణయించుకునే అవకాశం కొంతమేరకు కలిగింది. ఆచరణకు, సిద్దాంతాలకు మరియు భావాలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని మరియు అగాధాన్ని నా చుట్టూ జరుగుచున్న కొన్ని సంఘటనల ద్వారా తెలుసుకోగలిగాను. ఈ నిచ్చెన మెట్ల సమాజంలో, భావజాల దారిద్ర్యం, అప్రజాస్వామిక విధానం, విష సంస్కృతి, మనిషి, మనిషిగా జీవించలేని పరిస్థితి ఉన్న పరిస్థితుల్లో నా వంతు భాధ్యతగా ఏదో ఒకటి చేయాలని బలమైన ఆకాంక్షతో ఆలోచించడం ప్రారంభించాను. రాజ్యాంగ చట్ట పరిధిలో నా జీవితాన్ని కొనసాగిస్తూ, నా ఆలోచనలను, నా ఆశయాన్ని నేరవేర్చుకుందామని ఎంతో ఉత్సాహంతోటి తహతహలాడాను. కొద్ది రోజుల్లోనే అనేక మందిని కలవడం వల్ల, కలిసి మాట్లాడడం వల్ల, చూడడం వల్ల నేను అనుకున్నది చేయలేను అన్న అభిప్రాయం కలిగింది. ఈ సమయంలోనే విప్లవ రాజకీయాల పట్ల ఆకర్షితున్నై నా తోటి సహచరుల ఆచరణ, త్యాగం, పట్టుదల, నూతన సమాజ నిర్మాణానికి రూపొందించే ప్రణాళిక చూసిన తర్వాత పూర్తి కాలం నా జీవితాన్ని గడపాలని నిర్ణయించుకొని విద్యార్థి, యువజన, రైతు కార్మిక వర్గాల అనేక ఉద్యమాలతోటి మమేకమైనాను. ఈ రాష్ట్రంలోని అనేక జిల్లాలతో పాటు, ఈ దేశంలోని అనేక రాష్ట్రాలలో పర్యటించి వాస్తవ పరిస్థితిని కళ్ళార చూడడం జరిగింది. ఈ దేశంలోని ఆర్ధిక, అసమానతతో పాటు, సామాజిక అంశాలు, కులాల గురించి అవగాహన చేసుకున్నాను.

ప్రపంచ వ్యాప్తంగా వచ్చిన అనేక మార్పుల కారణంగా అనేక దేశాల్లోని అనేక పోరాటాలు, ఉద్యమాలు ఎంతో కొంత వెనుకడుగు వేసాయి. నష్టాలకు గురైనాయి. రష్యా, చైనా తరహాలో ప్రపంచంలోని మిగతా దేశాలలో విప్లవాలు విజయవంతమై నూతన సమాజ ఆవిర్భావ సమీప భవిష్యత్తులో జరుగుతుందనే నమ్మకం చాల మందిలో సడలింది. ఈ పరిస్థితుల్లో నేను పూర్తి అనారోగ్యానికి గురికావడం వల్ల కొద్ది కాలం సాధారణ జీవితం జీవించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఆరోగ్యం కుదుట పడిన తర్వాత తిరిగి అనేక సామాజిక కార్యక్రమాల్లో పాలు పంచుకొని గెలుపు, ఓటమిల, ఆటుపోట్ల తోటి కొంత కాలం జీవితం గడిపాను. 1996 నుండి ప్రాంతాల మధ్య అసమానతలను అధ్యయనం చేసి నాకు తోచిన విశ్లేషణను తెలంగాణ ప్రజలతోపాటు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందించాను. ఇది ఆనాడు అన్ని రాజకీయ పార్టీల్లో, ప్రజా సంఘాల్లో, ఉద్యోగ, విప్లవ పార్టీలతో సహా అసెంబ్లీలో కూడా చర్చనీయ అంశమైనది. నిస్వార్థంతో ప్రారంభమైన ఈ ఉద్యమం అప్రజాస్వామికంగా, స్వార్థపూరితంగా కొనసాగడం ప్రారంభమైన తర్వాత నేను నా సహచరులతోటి సక్రమమైన మార్గంలో కొనసాగడానికి ఎంతో కొంత ప్రయత్నించి ఇంకా లాభం లేదనుకొని నాకు నేనే వారితో దూరమైనాను. నా కొన్ని సంవత్సరాల వరకు కొనసాగిన నా ప్రస్థానం నేర్పిన అనేక అనుభవాలను ఆకళింపు చేసుకొని నా మిగిలిన జీవితానికి దిశా నిర్దేశం చేసుకోవాలని ఎంతో ఘర్షణ పడ్డాను. అనేక అంశాలను పరిశీలించిన తర్వాత ఈ సమాజంలో అనేక మార్పులకు కారకులైన గొప్ప వ్యక్తుల జీవిత చరిత్ర అధ్యయనం చేయగా వీరిలో ఎక్కువ మంది వారి బాల్య జీవితం అనాథగా జీవించారని తెలిసింది. ఎంతో మంది సహకారం వలన ఈ అనాథ బిడ్డలు కసితోటి, పట్టుదలతోటి అనేక గొప్ప విజయాలకు అంకురార్పణ చేసినారు. ఇది అనాథ బిడ్డల కొంతమంది చరిత్ర మాత్రమే. మరి కొంత మంది అనాథ బిడ్డలు స్వార్థపరుల చేతుల్లో బందీ అయి అనేక రకాల నేరాలు, ఘోరాలు చేస్తున్నారు. వీరి జీవిత ప్రయాణం వీరి ఇష్టాలకు, ఆలోచనలకు సంబంధం లేకుండా కొనసాగుతున్నది. ఒక్క మాటలో చెప్పాలంటే వీరి ఆచరణ అంత కిరాయి వస్తువుగా పనిచేస్తున్నది. ఈ సమాజంలో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్స్ గా, దొంగలుగా రికార్డుకు ఎక్కి చరిత్రలో వ్రాయబడుతున్నారు.

ఈ విధంగా ఇటు మంచి పనులకు, అటు చెడు పనులకు ఈ అనాథ బిడ్డలు ప్రసిద్దిగాంచినారు. ఈ వాస్తవాన్ని పూర్తిగా అవగాహన చేసుకొని వీరితో నా భవిష్యత్ జీవితాన్ని గడపాలని నిర్ణయించుకున్నాను. వీరిలో ఉన్న పట్టుదలకు, కసికి నేను చేయూతనిచ్చి చెడు వైపు ఆకర్షితులవుతున్నవారికి ప్రత్యామ్నాయ అవకాశాలు చూపించి వారికి ఒక నూతన జీవితాన్ని అందించాలని, వారు ఈ సమాజంలోని అనేక మంది బిడ్డల్లాగా జీవించడానికి సానుకూల వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డాను. ఈ బిడ్డలు కోల్పోయిన, కావాలనుకుంటున్న ప్రేమ, ఆప్యాయత, అభిమానం, ఆదరణ, స్పర్శను అందిస్తూ జీవితం పట్ల, భవిష్యత్ పట్ల ఒక ఆశను, ఆశయాన్ని రగిలించి భారతమాత ముద్దు బిడ్డలుగా తీర్చిదిద్దుతూ రేపటి తరానికి ఆశాజ్యోతులుగా తీర్చిదిద్దాలని బలమైన లక్ష్యంతోటి ఈ భాధ్యతను ఎంచుకున్నాను.

భారత దేశంలో అందరికి, అన్నింటికీ అనగా మనుష్యులకు, జంతువులకు, రాయి, రప్ప, చెట్టు, చేమ మొదలగు అన్ని వస్తువులకు హక్కులు ఉన్నాయి. కాని ఈ దేశంలోని 8 కోట్ల అనాథ బిడ్డలకు మాత్రం ఎలాంటి హక్కులు లేవు. వీరి హక్కుల సాధన కోసం చేతనైనంత కృషి చేయాలని ప్రయత్నిస్తున్నాను. ఈ దేశానికి గొప్ప పేరుప్రతిష్టలు తెచ్చిన మన కుటుంబ వ్యవస్థ రోజురోజుకి విచ్చిన్నం అయిపోతున్నది. నాకు చేతనైనంతగా ఈ మానసిక బిడ్డలా ద్వారా ఒక పెద్ద కుటుంబాన్ని నిర్మించి కుటుంబ వ్యవస్థ పునరుద్ధరణకు పట్టుదలతో పాటుపడాలని ప్రయత్నిస్తున్నాను. ఈ దేశంలో నేను అనాథను అనే భావనతో ఎవరు ఉండవద్దని కోరుకుంటూ......

నాకు ఉన్న పొలంను అమ్మి వచ్చిన డబ్బుతో అనాద ఆశ్రమం పెట్టలని నా అభిప్రాయాన్ని చెప్పడం జరిగింది

మీ.... డాక్టర్ పిల్లోడి.లక్ష్మయ్య
సామాజీక కార్యకర్త
మీ సూచనలు, సలహాలు
అభిప్రాయలు తెలుపవలసిందిగా
కోరుచున్నాను. 9866639981,
8885339993



## జై భీమ్

ఏపీ మాక్ అసెంబ్లీ లో "ప్రజా సమస్యల మీద మరియు బహుజనులకు ఏమిస్తే అభివృద్ధి చెందుతారు "అనే విషయాల మీద చర్చించటానికి ఆయా శాఖలకు రిప్రజెంటేటివ్ మినిస్టర్ గా పని చేయటానికి ఈ దిగువ తెలిపిన వారు ప్రస్తుతానికి అంగీకారం తెలియపరిచారు

20Dr G V Sudhakar
21 Smt. Rajyalakshimi
22 Smt kalpana
ప్రతిపక్ష నాయకుడిగా
4 .Sri Vasu

మాక్ అసెంబ్లీ లో వివిధ మంత్రిత్వ శాఖలకు రిప్రజెంటేటివ్ మంత్రిగా లేక ప్రతిపక్ష నాయకుడిగా వ్యవహరించడానికి ఇష్టమైనవారు తెలియపరచగలరు.

**శివ భాగ్య రావు బహుజన నేషనల్ కన్వీనర్**
**పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి**
**జై పూలే జై భారత్**

## 150 దేశాల విమానాల రద్దు

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా రోజువారీగా లక్షల్లోనే కరోనా వైరస్ కేసులు పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో హాంగ్ కాంగ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కరోనా కట్టడి చర్యల్లో భాగంగా జనవరి 16 నుంచి 150 దేశాల విమానాలను రద్దు చేస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. నగరంలో ప్రస్తుతం కోవిడ్-19 ఒమైక్రాన్ వేరియంట్ కేసులు పెరుగుతున్నాయని అధికారులు తెలిపారు. ఇద్దరు ఎయిర్‌లైన్ సిబ్బంది హోమ్ క్వారంటైన్ నిబంధనలను ఉల్లంఘించిన తర్వాత ప్రారంభమైంది. కోవిడ్ పాజిటివ్ కేసులను నియంత్రించడానికి విమాన సర్వీసులను రద్దు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

## పి.ఆర్.సి.పై అధికారుల కమిటీ సిఫార్సుల నివేదిక ప్రతులను దహనం చేసిన ఎస్టియు నాయకులు



గుడివాడ : రాష్ట్రంలోని ఉద్యోగుల, ఉపాధ్యాయుల జీతాలు తగ్గిపోయే విధంగా ఫిట్మెంట్, హెచ్.ఆర్.ఏ. పతులను శుక్రవారం భోగి మంటలో వేసిన ఎస్టియు నాయకులు ఈ సందర్భంగా ఎస్టియు రాష్ట్ర కార్యదర్శి డి.చంద్రశేఖర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏ.ఎస్.వి.ప్రసాద్‌లు మాట్లాడుతూ 13 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయులకు సంక్రాంతి పండుగ ఆనందాన్ని హరించిందన్నారు. పి.ఆర్.సి. సిఫార్సులు అసంబద్ధమైన, అన్యాయమైన సిఫార్సులు చేసిన ప్రభుత్వ నివేదిక ప్రతులను రాష్ట్ర ఫ్యాప్టో పిలుపు మేరకు భోగిమంటల్లో దగ్ధం చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు పూజేశ్వర రావు, వై.వేణు గోపాల్, ఉపాధ్యాయులు, పెన్షనర్లు పాల్గొన్నారు.

ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 15, జనవరి 2022

## మత విద్వేషమే ఎన్నికలకు ఊతం!

యోగిఆదిత్యనాథ్ ఆహార్యంలోనూ, ఆలోచనలలోనూ కాషాయ వర్ణ సంజాతుడు. మరి ఉత్తరప్రదేశ్ శాసనసభ ఎన్నికలను '80:20' పోరాటంగా ఆయన అభివర్ణించడంలో ఆశ్చర్యమేముంది? ఆ రాష్ట్రంలో హిందూ, ముస్లిం జనాభా నిష్పత్తిని దృష్టిలో ఉంచుకునే ఆయన ఆ వ్యాఖ్య చేశారన్నది స్పష్టం. 'రాష్ట్ర జనాభాలో 80 శాతం మంది జాతీయతను సమర్థించేవారు, ఉత్తమ పరిపాలన, అభివృద్ధికి సంపూర్ణ మద్దతునిచ్చేవారు. 20 శాతం మంది రామజన్మభూమి వ్యతిరేకులు, ఉగ్రవాదుల సానుభూతిపరులు' అని యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ వాదించారు. ఎన్నికలవేళ రాజకీయ చర్చను ఇంత నిస్సిగ్గుగా 'మనం', 'వారు' అనే విభజిత భావంతో నిర్ణయాత్మకంగా ప్రభావితం చేసేందుకు ఒక ముఖ్యమంత్రి ప్రయత్నించడం అరుదు. ఆ మాట కొస్తే ఒక హిందూ తీవ్రవాద బృందానికి నాయకత్వం వహించిన వ్యక్తి ముఖ్యమంత్రి అవడమనేది మున్నెన్నడూ సంభవించలేదు. ఒకవిధంగా 2022 ఎన్నికలకు ఒక వ్యూహాత్మక వాతావరణాన్ని ఆదిత్యనాథ్ సృష్టిస్తున్నారని చెప్పవచ్చు. మతపరమైన విభజనలు, అస్తిత్వ రాజకీయాలు కేవలం యూపీలోనే కాకుండా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అన్ని రాష్ట్రాలలోనూ ఆయా పార్టీల గెలుపోటములను నిర్ణయించే అంశాలుగా ఉన్నాయి. నిర్దిష్ట సామాజిక వర్గానికి ఒక స్పష్టమైన రాజకీయ సందేశాన్ని పంపే ధోరణి యోగి ఆదిత్యనాథ్ ప్రకటనలలో స్పష్టంగా కనిపిస్తోంది. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఇటువంటి విభజన రాజకీయాలకు ఆయన గత సెప్టెంబర్‌లోనే పూనుకున్నారు. '2017 సంవత్సరానికి ముందు ప్రతి ఒక్కరికీ రేషన్ అందిందా? అబ్బా జాన్ అని అన్నవారికే రేషన్ లభించింద'ని అంటూ తనకు ముందు ముఖ్యమంత్రిగా ఉన్న అఖిలేశ్ యాదవ్ బుజ్జగింపు రాజకీయాలను ఆక్షేపించారు. గత ఆగస్టులో తాలిబన్లు కాబూల్‌ను స్వాధీనం చేసుకోవడాన్ని హర్షించే వారిపై కఠిన చర్య తీసుకుంటామని ఆదిత్యనాథ్ తీవ్రస్వరంతో హెచ్చరించారు. వాస్తవానికి యోగి ప్రభుత్వం గత ఐదేళ్లలో జాతీయ భద్రత, ఉగ్రవాద నిరోధక చట్టాలను పదే పదే ప్రయోగించింది. వాటి బాధితులు అందరూ ఇంచుమించు ముస్లింలే కావడం గమనార్హం. ముస్లింలు 'నేరపూరిత మనస్తత్వం' కలవారనే భావాన్ని ప్రజల మనస్సుల్లో సుప్రతిష్ఠితం చేసేందుకే ఆ చట్టాలను యోగి ప్రభుత్వం విరివిగా వినియోగించుకుంది. 'చట్టవ్యతిరేక' కబేళాలను మూసివేయించడం మొదలు, పౌరసత్వ సవరణ చట్టానికి నిరసన తెలిపిన వారి ఆస్తులు జప్తు చేయించడం వరకు యోగి ప్రభుత్వం స్పష్టమైన రాజకీయ ఉద్దేశాలతో వ్యవహరించింది. భారత్‌లో ముస్లిం పౌరులకు వారి స్థానమేమిటో చూపే ప్రయోగాత్మక 'హిందూ రాష్ట్ర'ను సృష్టించే ప్రయత్నాలలో భాగంగానే యోగి సర్కార్ ఆ చర్యలు చేపట్టిందనేది స్పష్టం.

యూపీ ప్రభుత్వం ఇటీవల వార్తాపత్రికలకు ఇచ్చిన ఒక వాణిజ్య ప్రకటనలో రెండు ఫోటోలు ఉన్నాయి. ఒక దానిలో పెట్రోల్ బాంబు విసురుతున్న ఒక యువకుడు కనిపిస్తున్నాడు. రెండో దానిలో అదే యువకుడు చేతులు జోడించి క్షమాపణలు కోరుతుంటాడు. ఇస్లాం మతం పట్ల ద్వేషభావాన్ని రగుల్కొలిపే ప్రయత్నంలో భాగమే ఈ వాణిజ్య ప్రకటన అనడంలో సందేహం లేదు. 2017లో యోగి ఆదిత్యనాథ్ అధికారంలోకి వచ్చిన తరువాత యూపీలో సంభవించిన మార్పును విశదం చేయడమే ఆ ప్రకటన లక్ష్యం. చట్టానికి నిబద్ధమయి ఉండే '80 శాతం' మంది 'జాతీయవాదులు' ఇంకెంత మాత్రం '20 శాతం' దొమ్మీ మూకలకు భయపడవలసిన అవసరం లేదని, ఆ చట్ట విద్రోహులకు యోగి సర్కార్ ఒక కఠిన గుణపాఠం నేర్పిందన్నదే ఆ ప్రకటన సందేశం. ఉత్తరప్రదేశ్‌లో గత మూడు దశాబ్దాలుగా ఘర్షణాత్మక కుల, మత ఓటు బ్యాంకుల రాజకీయాల చరిత్ర ఆధారంగానే ఈ '80:20' అధిక సంఖ్యాక వాద కథనం ప్రాచుర్యంలోకి వచ్చింది. 1990ల్లో దేనికీ వెనుదీయని హిందూత్వ రాజకీయ పార్టీగా భారతీయ జనతా పార్టీ ఉత్థానానికి ప్రతిస్పందనగా సమాజ్‌వాది పార్టీ, బహుజన్ సమాజ్ పార్టీ నాయకత్వంలో కుల సమీకరణలు జరిగాయి. యాదవ్‌లు, జాతవ్‌ల నాయకత్వంలోని ఈ రెండు కులాధారిత పార్టీలు ముస్లింలను తమ 'సహజ మిత్రులు'గా భావించాయి. స్థానిక ఇస్లామిక్ మతాచార్యుల, నేర కార్యకలాపాలలో రాటుదేలిన జిల్లా స్థాయి ముస్లిం ప్రముఖుల తోడ్పాటుతో విశాల ముస్లిం ప్రజానీకపు మద్దతును పొందేందుకు ఎస్పీ, బిఎస్పీ పలువిధాల పోటాపోటీగా ప్రయత్నించేవి. ఆ ప్రయత్నాలు హిందూ మతస్థులలో మరిన్ని భయాలు, అభద్రతలను సృష్టించాయి. ఈ పరిస్థితిని బీజేపీ సహజంగానే తన రాజకీయ ప్రయోజనాలకు పూర్తిగా ఉపయోగించుకుంది. మహాత్మా గాంధీ, నెహ్రూ, సర్దార్‌పటేల్, మహమ్మద్ అలీ జిన్నాలను తాను సమానంగా గౌరవిస్తానని అఖిలేశ్ యాదవ్ ఒకసారి అన్నారు. దీంతో సమాజ్‌వాది పార్టీ నాయకుడు ముస్లిం ఓటర్లను ఆకట్టుకునేందుకు పాకిస్థాన్ సంస్థాపకుడిని ప్రశంసిస్తున్నాడని బీజేపీ శ్రేణులు ధ్వజమెత్తాయి. ఎస్పీ, బిఎస్పీలు ముస్లింల మద్దతుకై బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడుతున్నాయనే విమర్శను బీజేపీ తీవ్రస్థాయిలో కొనసాగిస్తూనే ఉంది. దీనికి తోడు అసదుద్దీన్ ఓవైసీ యూపీ రాజకీయాలలోకి ప్రవేశించి తనను తాను 'ముస్లింల సంరక్షకుడు'గా చెప్పుకుంటున్నారు. అయితే ఆయన రాజకీయాలు కాకతాళీయంగా బీజేపీ '80:20' సందేశానికి బలం చేకూర్చు తున్నాయి! ఉత్తరప్రదేశ్ ఓటర్లలో 35 శాతంగా ఉన్న యాదవేతర ఓబీసీల కీలక మద్దతును నిలబెట్టుకునేందుకు బీజేపీ సతమతమవుతున్న తరుణంలోనే ఆదిత్యనాథ్ '80:20' సూత్రీకరణ ప్రజల ముందుకు వచ్చింది. అగ్రకులాల నాయకత్వంలోని బీజేపీ అమలుపరుస్తున్న సామాజిక పునర్నిర్మాణ కార్యక్రమాలు వాస్తవానికి తమను అణచివేస్తున్నాయని భావిస్తున్న వివిధ ఓబీసీ పార్టీలు తమ స్వతంత్ర ప్రతిపత్తిని చాటుకునేందుకు హిందూత్వ పార్టీగా బీజేపీ గుత్తాధిపత్యాన్ని సవాల్ చేస్తున్నాయి. ఇటువంటి పార్టీలు అన్నిటితో ఒక విశాల కూటమి ఏర్పాటుచేసేందుకు అఖిలేశ్ యాదవ్ ప్రయత్నిస్తున్నారు. అయితే బీజేపీ హిందూత్వ భావజాల ప్రభావంతో పాటు ఆ పార్టీ ప్రభుత్వం అనుసరిస్తున్న సంక్షేమ పాలనా నమూనా ను కొత్తకూటమి సమర్థంగా సవాల్ చేయగలదా? ఈ ప్రశ్నకు సానుకూల సమాధానాన్ని నిశ్చితంగా చెప్పలేము. ఆదిత్యనాథ్ '80:20' సూత్రీకరణతో యూపీ విభజనశీల రాజకీయాలు మరింతగా తీవ్రమయ్యాయి. ఈ మతతత్వ అంటురోగం యూపీకే పరిమితం కాకుండా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఇతర రాష్ట్రాలకు కూడా వ్యాపిస్తుందా అనే సందేహం చాలామందిని కలవర పరుస్తోంది. హరిద్వార్‌లో ఇటీవల జరిగిన వివాదాస్పద ధర్మసంసద్‌లో విద్వేష ప్రసంగాలు వెలువరించిన సాధువులు అందరూ బీజేపీకి సన్నిహితులు కావడం యాదృచ్ఛికమేమీ కాదు. పంజాబ్‌లో ప్రధానమంత్రి భద్రతలో వైఫల్యం చోటుచేసుకున్న అనంతరం, సదా చురుగ్గా ఉండే బీజేపీ సామాజిక మాధ్యమాల యోధులు ఒక హానికర ప్రచారానికి తెర తీశారు. ఫెరోజ్‌పూర్ వద్ద ప్రధాని మోదీ కాన్వాయ్కి ఆటంకాలు కల్పించిన సిక్కు రైతులకు ఖలిస్తానీ బృందాలతో సంబంధమున్నదనేది ఆ దుష్ట ప్రచార సారాంశం. ఎన్‌డిఏ నుంచి అకాలీదళ్ వైదొలగడంతో పంజాబ్ లోని పట్టణ ప్రాంత హిందూ ఓటర్ల మద్దతును కూడగట్టుకునేందుకు బీజేపీ శత విధాల ప్రయత్నిస్తోంది. ఖలిస్థానీ ఉగ్రవాదులు మళ్ళీ విజృంభించనున్నారని, చన్ని%--%సిద్ధు నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జాతీయ భద్రతను అలక్ష్యం చేస్తుందనే ప్రచారంతో పట్టణ ప్రాంత హిందువులలో భయాందోళనలను రెచ్చగొట్టేందుకు బీజేపీ ప్రయత్నిస్తోంది. ఇదొక తప్పుడు ప్రచారం. దీనివల్ల ఆ సరిహద్దు రాష్ట్రంలో రెండు దశాబ్దాల క్రితం సమసిపోయిన ఖలిస్థానీ వేర్పాటు ఉద్యమ భయానక పరిస్థితులు మళ్లీ తలెత్తే ప్రమాదముంది. చిన్న రాష్ట్రమైన గోవా దశాబ్దాలుగా మత సామరస్యానికి ప్రతీకగా వెలుగొందుతోంది.

# కన్నీరు పెడుతున్న మిర్చి రైతు

ఇంత విపత్తు సంభవించినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడా లేదు. ప్రజాప్రతినిధులు కనీసం పలకరించ లేదు. రైతులు ఆందోళన చేసిన చోట నిపుణులు, శాస్త్రవేత్తలు పరిశీలించి నివేదికలు తయారు చేశారు. కానీ ప్రభుత్వాలు నష్టపరిహారం ఇప్పటివరకు ప్రకటించలేదు. స్టాక్ మార్కెట్లు, సెన్సెక్స్ పడిపోతే ప్రభుత్వాలు కంపించిపోతాయి. లక్షలాది మంది రైతుల జీవితాలు దెబ్బతిన్నా పాలకులలో ఉలుకు, పలుకు లేదు. సాధారణంగా మిర్చి ఘాటుకి కన్నీళు వస్తాయి. కానీ ఇప్పుడు మిర్చి పంట పూర్తిగా దెబ్బ తిని మిర్చి రైతులకు కన్నీళు తెప్పిస్తున్నాయి. ప్రపంచమంతా కరోనా, ఒమిక్రాన్ వైరస్‌తో అతలాకుతలం అవుతోంది. రైతులు మాత్రం మిర్చి పంటకు వచ్చిన తామర పురుగు, నల్లి, ఇతర కొత్త వైరస్‌లతో పంట సర్వనాశనం కావడంతో తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. కృష్ణా జిల్లా పశ్చిమ ప్రాంతంలో గంపలగూడెం, ఏ.కొండూరు మండలాల్లోని వివిధ గ్రామాల్లో సిపిఎం బృందం పర్యటించి...మిర్చి పంటలను పరిశీలించి రైతుల బాధలను తెలుసుకున్నది. మన రాష్ట్రంలో 5 లక్షల ఎకరాల్లో మిర్చి పంట సాగవుతోంది. దేశంలోని మిర్చి పంటలో తెలుగు రాష్ట్రాలలోనే 67 శాతం పంట వేస్తున్నారు (ఏ.పి 43.5 శాతం, తెలంగాణ 23.5 శాతం). 40 దేశాలకు ప్రతి సంవత్సరం 6 నుండి 7 లక్షల క్వింటాళ్లు ఎగుమతి చేయడం ద్వారా ఏడు వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం వస్తోంది.



### సంక్షోభంలో మిర్చి రైతులు

వరి గిట్టుబాటు కాక రైతులు మిర్చి, పత్తి తదితర వాణిజ్య పంటల వైపు మళ్ళారు. ఇప్పుడు వారి పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు ఉంది. ఈ సంవత్సరం పంటకు పట్టిన అనేక రకాల వైరస్‌లతో పంట మొత్తం సర్వనాశనం అయ్యింది. గత సంవత్సరం పత్తి వేసి దెబ్బతిన్న రైతులు, (అప్పుడు మిర్చి రేటు బాగా ఉండటంతో) అత్యధిక మంది ఈ సంవత్సరం మిర్చి వేశారు. దీంతో మిర్చి నారు, మొక్కల రేటు పెరిగింది. ఒకొక్క మొక్క రూ. 1.25 నుండి రూ. 2.50 పెట్టి కొనుగోలు చేశారు. ఒక ఎకరానికి 20 వేల నుండి 40 వేల రూపాయల వరకు మొక్కలకే ఖర్చయిందని రైతులు వాపోయారు. పంటకు పురుగు పట్టడంతో మొత్తం తొలగించి మళ్లీ రెండోసారి మొక్కలు కొని తిరిగి పంట వేయుటంతో రెట్టింపు ఖర్చయ్యింది. ప్రతి సంవత్సరం సాధారణంగా పురుగు వస్తే మందు కొడితే పంట నిలబడేది. కానీ ఈ సంవత్సరం వచ్చిన వైరస్ లతో ప్రతి సంవత్సరం వాడే దానికన్నా 90 శాతం పురుగు మందులు అదనంగా వాడారు. ఈ మందులకే 40, 50 వేల రూపాయల వరకు ఖర్చు అయ్యింది. పురుగు మందుల షాపులలో రెండు రూపాయలు వడ్డీలకు తెచ్చి ఏది చెబితే ఆ మందులు వాడారు. ఏ పొలంలో చూసినా పురుగు మందుల ఖాళీ డబ్బాలు, పెట్టెలతో నిండిపోయి కనిపించాయి. రంగు రంగుల అట్టలు (ఒక్కొక్క అట్ట రూ. 35) కడితే పురుగులు దానికంటుకుని, పంట బతికి బట్ట కడుతుందని, ఇలా రకరకాల ప్రయోగాలు చేశారు. రైతులు రోజు విడిచి రోజు పురుగు మందులు చల్లారు. దీంతో వారి ఆరోగ్యం కూడా దెబ్బ తిన్నది. అనుముల్లంక గ్రామం లోని ఒక రైతు ఆరోగ్యం దెబ్బతిని విజయవాడ ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం కోసం 60 వేల రూపాయల వరకు ఖర్చు పెట్టాల్సి వచ్చింది. దీర్ఘ కాలంలో రైతుల ఆరోగ్యం దెబ్బతినే ప్రమాదం ఉంది. ఇంత జరుగుతున్నా ప్రభుత్వం, వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, రైతు భరోసా కేంద్రాలు, సచివాలయాలు...తొంగి చూసిన పాపాన పోలేదు. కనీసం సలహాలు కూడా ఇవ్వలేదు. పురుగు మందుల షాపుల వారు రకరకాల బ్రాండ్లు చెబితే రైతులకు గత్యంతరం లేక వాటిపై ఆధారపడి వేల రూపాయలు ఖర్చు పెట్టుకున్నారు. కొందరు రైతులు యూట్యూబ్‌లో చూసి రకరకాల ప్రయోగాలు చేశారు. యూట్యూబ్‌లో కూడా పెస్టిసైడ్ కంపెనీలవారే రైతులకు సలహాలు ఇచ్చారు. కానీ ప్రభుత్వ శాఖలు కనీసం సూచనలు కూడా చేయలేదు. దాదాపు ప్రతి ఎకరానికి లక్ష పైనే రైతులు ఖర్చు చేశారు. మరోవైపు నకిలీ విత్తనాల సమస్య తీవ్రంగా ఉంది. అకాల వర్షాలు పంటలను దెబ్బతీశాయి. పగలు కోతుల బెడద, రాత్రి వేళల్లో అడవి పందుల బెడదతో రాత్రింబగళ్ళు రైతులు పొలాల్లోనే ఉంటూ 24 గంటలు కంటికి రెప్పలా కాపాడుకున్నా పంట సర్వం కోల్పోయారు.

వారి ఆశలు అడియాశలు అయ్యాయి. కొందరు రైతులు దెబ్బతిన్న పంట దున్నేశారు. అత్యధిక మంది భవిష్యత్తులో ప్రభుత్వ అధికారులు వస్తే చూపించడం కోసం అలా వదిలేశారు. పంట పచ్చగా కనపడినా దిగుబడి లేదు. కొన్ని చోట్ల పూర్తిగా ఎండిపోయాయి. మరికొన్ని చోట్ల పండినా మిర్చి నాణ్యత లేకుండా పోయింది. ప్రతి సంవత్సరం ఎకరానికి 25 నుండి 30 క్వింటాళ్లుమిర్చి దిగుబడి వస్తుండగా ఈ సంవత్సరం రెండు నుండి ఐదు క్వింటాళ్లు కూడా రాకపోవడం బాధాకరం. వచ్చిన కొద్దిపాటి పంటకు నాణ్యత లేక రేటు సగానికి కూడా కొనుగోలు చేసే దిక్కులేదు. గతంలో మిర్చి కోసిన తర్వాత తాలు, తప్ప ఏరే వారు. ఇప్పుడు బాగున్న కాయలు ఏరుతున్నారంటే పంట ఎంతగా దెబ్బతిన్నదో అర్థమవుతుంది. కొంతమంది రైతులు కూలి గిట్టుబాటు కాదని కాయ కోయడం కూడా ఆపేశారు. ఇప్పుడు పత్తి, మామిడి, మినుముకి కూడా తెగుళ్లు వస్తున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో గులాబీ తుఫాన్‌తో నష్టపోయిన రైతులకు దెబ్బ మీద దెబ్బ తగిలింది.

### కౌలు రైతుల వెతలు

ప్రతి గ్రామంలో మిర్చి పంట వేసిన వారిలో కౌలు రైతులు సగం మంది పైన ఉన్నారు. కొన్ని గ్రామాలలో 90 శాతం వరకు కౌలు రైతులే. ఎకరానికి 20 నుండి 40 వేల రూపాయల వరకు కౌలు ఉంది. కొందరు అడ్వాన్స్ కూడా చెల్లించారు. పంట దెబ్బ తిన్నా కౌలు చెల్లించకపోతే రాబోయే సంవత్సరాల్లో కౌలుకు ఇవ్వరనే భయంతో కౌలు చెల్లించక తప్పదని కౌలు రైతులు వాపోయారు. వీరికి ప్రభుత్వం నుండి, బ్యాంకుల నుండి ఎటువంటి రుణ సహాయం అందలేదు. ఈ-క్రాప్ నమోదు లోనూ అన్నీ చిక్కులే. ప్రైవేటు అప్పులు తీసుకుని, ఆదాయం వస్తుందనే ఆశపడి పెట్టుబడి పెట్టారు. దీనికితోడు సాగునీటి సదుపాయం లేక ఒక్కొక్క తడికి రెండు వేల రూపాయల చొప్పున ఇంజన్లకు ఖర్చు పెట్టారు. ప్లాస్టిక్ పైపులు అద్దెకు తెచ్చుకున్నారు. సొంత బోర్లు ఉన్న రైతులకు డబ్బు చెల్లించి నీరు కొనుక్కున్నారు. సాగు నీటికి రైతులకు ఎకరానికి రూ. 10 నుండి 15 వేల ఖర్చు అయింది. కరోనా తో ఆటో, భవన నిర్మాణ కార్మికులకు పని లేకుండా పోయింది. వారు జీవనం సాగించడానికి కొత్తగా కౌలు రైతులుగా మారారు. ఇందులో మహిళలు, యువత కూడా ఉన్నారు. జింకల పాలెం గ్రామంలో గతంలో ముస్లిం కుటుంబాల పెద్దలు రోళ్లు, రాళ్లు కొట్టుకునే పనిలో ఉండేవారు. వారి పిల్లలు ఇప్పుడు కౌలు రైతులుగా మారారు. మిర్చి వేసి నిండా మునిగి పోయారు. కౌలు రైతులకు ఎకరానికి అదనంగా రూ. 30 నుంచి 50 వేల వరకు సాగుకు ఖర్చయింది.

### అందరూ బాధితులే

కూలీలు కూడా బాధితులే. మిర్చి సీజన్లో పని చేయడానికి స్థానిక కూలీలు చాలక, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుండి కూలీలు వలస వచ్చేవారు. ఎకరం మిర్చి సాగుకు...కూలీలకు సంవత్సరానికి 600 పని దినాలు పని ఉండేది. ప్రస్తుతం పంట దెబ్బ తినడంతో ఎకరానికి 150-250 రోజులకు మించి పని దినాలు లేకుండా పోయాయి. ప్రతి సంవత్సరం మార్చి వరకు ఉండే పనులు, ఈ సంవత్సరం జనవరి 10వ తేదీ నాటికే పనులన్నీ ఆగిపోయాయి. స్థానికులకే పని లేకుండా పోయింది. కూలీలను కదిలిస్తే 'అన్ని ధరలు పెరిగాయి. పైపెచ్చు ఇళ్ల రిజిస్ట్రేషన్లకు వేల రూపాయలు కట్టమంటున్నారు. పనులు లేకుండా పోయాయి. ప్రతి సంవత్సరం 300 రూపాయలు కూలీ ఇచ్చేవారు. రైతుకి ఆదాయం లేక 200-250 రూపాయలకు కూలి పడిపోయింది' అని కూలీలు ఆవేదనతో చెప్పారు. ఆదాయాలు చాలక సంక్షేమ హాస్టల్లో చదువుకుంటున్న ఏడవ తరగతి ఆడ పిల్లలు కూడా కూలికి రావడం కళ్ళారా చూశాం. మే నెలలో పెట్టే ఉపాధి హామీ పనులు ఈ సంవత్సరం జనవరి నెల నుండే ప్రారంభించాలన్న డిమాండ్ వారి నుండే వచ్చింది. రైతులు, కౌలు రైతులు, కూలీలే కాదు. మిర్చి పంట అధికంగా ఉండే గ్రామాలలో ఆర్థిక వ్యవస్థ పైన, అందరిపైనా దీని ప్రభావం ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉంది. సంక్రాంతి కళ తప్పింది. వ్యాపారాలు దెబ్బతిన్నాయి.

ఇంత విపత్తు సంభవించినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చీమ కుట్టినట్లు కూడా లేదు. ప్రజాప్రతినిధులు కనీసం పలకరించ లేదు. రైతులు ఆందోళన చేసిన చోట నిపుణులు, శాస్త్రవేత్తలు పరిశీలించి నివేదికలు తయారు చేశారు. కానీ ప్రభుత్వాలు నష్టపరిహారం ఇప్పటివరకు ప్రకటించలేదు. స్టాక్ మార్కెట్లు, సెన్సెక్స్ పడిపోతే ప్రభుత్వాలు కంపించిపోతాయి. లక్షలాది మంది రైతుల జీవితాలు దెబ్బతిన్నా పాలకులలో ఉలుకు, పలుకు లేదు.

పంట దెబ్బతినడంతో ఏడు వేల కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం రాకుండా పోయిందనే బెంగ తప్ప...రైతుల జీవితాలు సర్వనాశనం అయ్యాయనే బాధ పాలకుల్లో మచ్చుకు కూడా కనపడటం లేదు. కరోనా వస్తే 10, 15 రోజులకు తగ్గుతుంది. కానీ పంటకు వచ్చిన వైరస్‌తో చేసిన అప్పులు మా జీవితాంతం తీరవని రైతులు చెప్పిన మాటలు వారి దీనావస్థను తెలియజేస్తున్నది.

రైతులకు రెట్టింపు ఆదాయం, పంటల బీమా, రైతు రాజ్యం, రైతు భరోసా, రైతు భరోసా కేంద్రాలు...ఇలా ప్రభుత్వాలు చెప్పే పథకాలు, నినాదాలు కాగితాల పైనే మిగిలిపోయాయి. ఆచరణలో ఇవేవీ రైతులను ఆదుకోలేదు. పాలకుల, వ్యవస్థల వైఫల్యం కొట్టొచ్చినట్లు కనపడుతున్నది.

పంట దిగుబడి తగ్గటంతో మిర్చి, కారం రేట్లు పెరిగి ప్రజలపై భారం పడుతుంది. ఇప్పటికైనా పాలకులు కళ్లు తెరవాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై మరొకరు నెపం నెట్టుకోవడం మాని రైతులను ఆదుకోవాలి. కనీసం ఎకరానికి లక్ష రూపాయలు, కౌలు రైతులకు లక్షా 30 వేల నుండి లక్షా 50 వేల రూపాయలు పరిహారం అందించాలనీ రైతాంగం కోరుతోంది. కూలీలకు పనులు కల్పించాలి. రైతులకు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలి. రైతులందరూ ఏకం కావాలి. మిర్చి రైతు ఉద్యమాల ఘాటు ప్రభుత్వానికి తగిలేలా చేయాలి. ఐక్య ఉద్యమాలు చేపట్టాలి. రైతులకు సిపిఎం సంపూర్ణంగా అండగా నిలబడుతుంది. రైతుల ఆందోళనకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు తెలపాలి.

## కొన్ని చేతులు కావాలి

పిడిస బువ్వ కావాలి
దేహానికి కాదుబీ దేశానికి
తిరంగాకు రోగ నిరోధక శక్తి కావాలి
రైతుల చేతులు
హరిత వనాలు

కాసింత ఆరోగ్యం కావాలి
మనషులకు కాదు మనసులకు
అశోక చక్రాన్ని ఐషబలో పర్యవేక్షించాలి
వైద్యుల చేతులు
ఊపిరి పోసే పొగ గొట్టాలు

శుభ్ర పరచుకోవాలి
శరీరంతో పాటు పరిసరాలు కూడా
దేశ పటాన్ని
పారిశుధ్య కార్మికుల ఇళ్లలో భద్రపర్చాలి
పారిశుధ్య కార్మికుల చేతులు



భూమిలో ఇంకిన ఇత్తనాలు

రోజులను త్వరగా తిరగేయాలి
దేశంపై కదిలే నీడలను
నీడల కింద జరిగే వేదనను
వేగంగా షట్ డౌన్ చేయాలి

మరి మార్గాలు ఏమిటి?
కొన్ని రోజుల పాటు చేతులను నమ్ముకొని
కాళ్లకు విశ్రాంతినివ్వాలి!

## బతుకే దిగులు

పొలమంతా
గింజలతో పాటుగా
కలలు కూడా నాటి
ప్రేమను ఎరువుగా చల్లాడు.

పచ్చన కనిపించేదాక
పొద్దుకూకులు శ్రమే
చెమట ముద్దలతో
మొలకను పోషించాడు

కానీ...
పంట పచ్చని ముఖంపై
గాలి విసురుకు
వాన ముసురులో
వర్షం, వరద శత్రువై
పంట ఇల్లు కుప్పకూలి



మడి మనసు ముక్కలై
తడి కళ్ళతో పంట
గుండె పగిలి కల

గింజ గొంతు తెగి
చేను చితికి చేరి
కల్లం కన్నీరు పెట్టింది.

సాగుకు పాలకుల శాపమో?
సృష్టి మాయో?
కష్టమెప్పుడూ విలువైన చులకన.
రైతుది ఏనాడూ దిగులైన బతుకే.

# పేటసన్నేగండ్ల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న శ్రీచక్ర సిమెంట్స్

కారంపూడి... జనవరి14.. ప్రజాపాలన.. ప్రతినిధి :ఒక పక్క నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ మరో పక్క గ్రామ అభివృద్ధికి మేమున్నామని అని భరోసా ఇస్తూ పని చేసే కార్మికులని కంటికి రెప్పలా కాపాడుకుంటూ పల్నాడు ప్రజల మన్ననలు పొందుతుంది శ్రీ చక్ర సిమెంట్స్. గుంటూరు జిల్లా కారంపూడి మండలం పేటసన్నేగండ్ల గ్రామ పరిధిలో గల నరసింహపురి కాలనీలో దీనిని స్థాపించారు శ్రీ చక్ర సిమెంట్స్ చైర్మన్ గా ఎన్. కృష్ణమోహన్, మేనేజింగ్ డైరెక్టర్ గా కే.విజయ్ కుమార్ వ్యవహారిస్తున్నారు. ఎక్కడ కష్టం వచ్చిన మేమున్నాం అంటూ భరోసా ఇస్తూ పేటసన్నేగండ్ల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుంది శ్రీ చక్ర యాజమాన్యం. సింగరెట్ల నుగాలి కాలనీ అస్తవ్యస్తంగా ఉంది చినుకు పడితే నడవటానికి వీలు లేకుండా ఉండటంతో ఆ ప్రాంత వాసుల అభ్యర్థన మేరకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ యాక్టివిటీస్ ద్వారా 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డును ఏర్పాటు చేసి ఇటీవలనే సమస్యను పరిష్కరించారు. అలాగే గ్రామ అభివృద్ధికి కూడా శ్రీచక్ర సిమెంట్స్ చైర్మన్ ఎన్. కృష్ణ మోహన్, మేనేజింగ్ డైరెక్టర్ కే.విజయ్ కుమార్ లు కూడా ఎంతగానో కృషి చేస్తున్నారు. పేటసన్నేగండ్ల గ్రామంలో గతంలో గ్రామస్తులకు నీటి సమస్య నివరించాలనే ఉద్దేశంతో వాటర్ ట్యాంక్ స్వచ్ఛమైన నీటిని అందించాలనే ఉద్దేశంతో మినరల్ వాటర్ ప్లాంట్, గ్రామంలో పలుప్రాంతాల్లో సీసీ రోడ్లు అలాగే అస్తవ్యాస్తంగా ఉన్న ఏరియాలలో డ్రైనేజీ ఏర్పాటు వంటి కార్యక్రమలు శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యం చేపట్టటం జరిగింది. అంతేకాకుండా గ్రామంలో నిర్మించిన చర్చి నిర్మాణానికి కూడా తన వంతు సహాయంగా శ్రీ చక్ర యాజమాన్యం సిమెంట్ ను అందించటం జరిగింది. సేవ కార్యక్రమలు చేయటంలో కూడా శ్రీచక్ర యాజమాన్యం ముందుంటుందన్న విషయం అక్షర సత్యంగా చెప్పవచ్చు. గ్రామ అభివృద్దే కాకుండా దైవ భక్తి కూడా యాజమాన్యనికి ఎంతగానో ఉంది. సింగరెట్ల నరసింహస్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం జరిగే అన్నదానం కార్యక్రమనికి నెలకు రెండు కింటలు చప్పున బియ్యన్ని శ్రీచక్ర సిమెంట్స్ అందిస్తుంది. ప్రతి యేటా జరిగే నరసింహస్వామి ఉత్సవాల ఏర్పాట్లకు కూడా సుమారు రెండు లక్షల రూపాయలు శ్రీచక్ర సిమెంట్స్ అందిస్తుంది. అంతేకాకుండా నరసింహస్వామి గుడి వద్ద కల్యాణ మండపాన్ని కూడా ఏర్పాటు చేశారు. శ్రీ చక్ర సౌజన్యంతోనే నరసింహస్వామి గుడికి విద్యుత్ సౌకర్యం కల్పించటం జరిగింది. దేవాలయానికి వెళ్లే ప్రధాన రహదారిని కూడా సీసీ రోడ్డుగా ఏర్పాటు చేశారు. గ్రామంలో సమస్య ఉందని యాజమాన్యం దృష్టికి తీసుకువస్తే చైర్మన్ ఎన్. కృష్ణ మోహన్ , ఎండి. కే.విజయ్ కుమార్ లు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తూ గ్రామఅభివృద్ధికి తోడ్పాడుతున్న శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యన్ని గ్రామస్తులు అభినందిస్తున్నారు.





## సంక్రాంతి పండుగ సంబరాలు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జనవరి13: , కోడి పందేలు అత్యంత ప్రజాదరణ పొందిన బాపులపాడు మండలం అంపాపురం ప్రతి యేటా మాదిరిగా భారీ సెట్టింగులు , ఈవెంట్స్ ఏర్పాటు చేశారు. గత మూడు రోజుల నుంచి వర్షుడు ప్రభావంతో కురిసిన వర్షాలు నెల చిత్తడి తయారైంది. నెల చదును చేసి మధ్యాహ్నం. నుండి సంక్రాంతి సంబరాలు ప్రారంభించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. అకాశం మోఘవృతమై చినుకులు పడుతున్నప్పటికి జనం సంక్రాంతి సంబరాలు వీక్షించేందుకు తరలిరావటం గమనార్హం. సామాన్యుల నుంచి ఉన్నతి శ్రేణి ప్రజలు కూర్చుని చూసేందుకు ప్రత్యేక గ్యాలరీ, ఎల్ ఈ డీ తెరలు ఏర్పాటు చేశారు. ఆంధ్ర ,తెలంగాణ ,కరాటక , ఒరిస్సా రాష్ట్రాల నుంచే ఇతర దేశాల్లో స్థిరపడిన నుంచి ప్రవాసాంధ్రులు తరలివస్తారు.

## గన్నవరం ఎయిర్పోర్ట్ కి మెగాస్టార్ చిరంజీవి రాక




గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి జనవరి13: హైదరాబాద్ బేగంపేట నుంచి విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయం చేరుకుని రోడ్డు మార్గంలో మెగా ఇంజనీర్ ఎం.డి పి వి కృష్ణారెడ్డి నివాసానికి వెళ్లి అక్కడి నుంచి రోడ్డు మార్గానగుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామంలోని.సంక్రాంతి పండుగ సందర్భంగా గోదాదేవి కల్యాణానికి హాజరైందకు వచ్చారు.

## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ జనవరి 14 ప్రజా పాలన ప్రతినిధి: నియో జకవర్గపరిధిలో నందిగామ, చందర్లపాడు, పెండ్యాల, గండేపల్లి గ్రామాలలో సంక్రాంతి సంబరాలలోఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొని ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగాఅ రు ణ్ మాట్లాడుతూ తెలుగు ప్రజలు ఎంతో ఘనంగా జ రుపుకొనే పెద్ద పండుగఅన్నారు.ఈ పండుగ మూడు రోజులు పల్లెల్లో సందడి వాతావరణం నెలకొంటుంద న్నారు.భోగి అనేది సంస్కృత పదం. దీన్నే భోగం అని కూడా అంటారు. భోగమంటే సుఖసంపదలు. పాత వస్తువులను అగ్ని దేవుడికి ఆహుతి ఇచ్చి ఉత్త రా యణంలో అంతా మంచి జరగాలని కోరుకుంటారు. మనలో చెడును తగలబెట్టి మంచిని పెంచుకోవడమే ఈ భోగి మంటలు వెనుక ఉన్నఆంతర్యంఅనితెలి పా రు.ఈ భోగి పండుగ మీకు భోగభాగ్యాలను అందిం చాలని, మీ కష్టాలన్నీ దహించి వేయాలని కోరుకు న్నారు.ఈ కార్యక్రమం లో వైస్సార్సీపీ నాయకు లు ,కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు

## ఫ్లష్ అకాడమీ లో మహిళలకు చేయూత

### ఫ్లష్ అకాడమీ మహిళలకు సర్టిఫికేట్ల ప్రధానం

### మహిళా సాధికారత లక్ష్యంగా ఫ్లష్ అకాడమీ ముందడుగు



విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలకు చేయూతనిస్తున్నామని ఫ్లష్ అకాడమీ నిర్వాహకులు సంతోషి శ్రీకర్ తెలిపారు. బందరురోడ్డులోని జేడ్ సూట్ హెూటల్ నందు ఫ్లష్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ కోర్సులలో ప్రావీణ్యం పొందిన మహిళలకు ధ్రువపత్రాలను( సర్టిఫికేట్లు) ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంతోషి శ్రీకర్ మాట్లాడుతూ తమ అకాడమీ లో మహిళలకు మేకప్, హెయిర్ స్టైల్, బ్యూటీషియన్ కోర్స్, శారి డ్రాపింగ్ వంటి వాటికి శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణలో భాగంగానే విజయవాడలో ఈ నెల 8నుంచి 12 వరకు మహిళలకు శిక్షణా తరగతులు నిర్వహించి ధృవ పత్రాలను అందజేసిన్నట్లు పేర్కొన్నారు. మహిళలు ధైర్యంగా నిలబడటానికి, స్వతంత్రంగా తమ కాళ్ల మీద తాము నిలబడటానికి, ఉపాధి కల్పించాడానికి ఫ్లష్ అకాడమి ఎంతగానో సహాయం చేస్తుందని వెల్లడించారు. ఫ్లష్ అకాడమీ లో చాలామంది మహిళలు ఈ శిక్షణలను నేర్చుకుని మలేషియా, సింగపూర్, యు.ఎస్.ఏ, లండన్, దుబాయ్, కెనడా, ఇండియాలో చాలా చోట్ల దేశ విదేశాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకుని స్వతంత్రంగా బ్రతుకుతున్నారని, తెలిపారు. తమ అకాడమీలో గత 9సంవత్సరాలుగా 28 బ్యాచ్ లకు 2వేల మంది అభ్యర్థులకు పైగా వివిధ భాగాలలో శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. తమ అకాడమి ద్వారా శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా కృషిచేస్తున్నట్లు వివరించారు. తదనంతరం ఫ్లష్ అకాడమీ శిక్షణా మహిళలు ర్యాంప్ వాక్ తో అలరించారు. కార్యక్రమంలో ఆర్టిస్ట్ ప్రసాద్ బాబు, శ్రీకర్, పావని, మీనా, అకాడమి సంస్థ సభ్యులు, పాల్గొన్నారు.

## కారంపూడి లో పల్నాడు చరిత్ర చిత్రకళ మ్యూజియం



కారంపూడి... జనవరి14...ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలో గురువారం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం లో "పల్నాటి చరిత్ర చిత్రకళా మ్యూజియం"" ఏర్పాటుకై పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు అసలు పల్నాడు చరిత్ర అంటే ఏమిటీ.. మన పల్నాటి యుద్ధం ఎలా జరిగింది, ఎందుకు జరిగింది అని భావితరాల వారు తెలుసుకునే విధంగా ఈ మ్యూజియంని ఏర్పాటు చేస్తున్నామని వారు తెలియజేశారు పల్నాడు చిత్ర కల మ్యూజియం చిత్రకారుడు మాట్లాడుతూ ముఖ్యంగా దీనికి సహాయ సహకారలు అందిస్తున్న మాచర్ల శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి మరియు కారంపూడి మండల ప్రజలకు నేను ఎంతో రుణపడి ఉంటానని చిత్రకారుడు "పల్లా. నాగార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## భోగి మంటలతో సంక్రాంతికి స్వాగతం పలికిన ఎమ్మెల్యే మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వాన్ని అస్థిర పరిచేందుకు ప్రతిపక్షాలు చేస్తున్న కుట్ర రాజకీయాలన్నీ భోగి మంటలతో అంతం కావాలని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు మల్లాది విష్ణు అన్నారు. మూడురోజులపాటు జరిగే సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా సెంట్రల్ నియోజకవర్గంలో శుక్రవారం తెల్లవారుజాము నుంచి ప్రజలు భోగి మంటలను వేశారు. గవర్నర్ పేటలో 23వ డివిజన్ వైఎస్సార్ సీపీ కోఆర్డినేటర్ ఒగ్గు విక్కీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భోగి వేడుకలను డివిజన్ ఇంఛార్జి ఆత్మకూరు సుబ్బారావుతో కలిసి మల్లాది విష్ణు ప్రారంభించారు. యువత, మహిళలు కేరింతలు కొడుతూ సందడి చేశారు. తమ కష్టాలు, బాధల్ని అగ్ని దేవుడికి ఆహుతి చేస్తూ సుఖసంతోషాలు ప్రసాదించాలని భోగి మంటల చుట్టూ తిరుగుతూ తమ ఆనందాల్ని పంచుకున్నారు. భోగి మంటలు కేవలం చలి నుంచి శరీరాన్ని కాపాడుకోవడానికే కాదని, ఇందులో ఆరోగ్య రహస్యం కూడా దాగుందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. భోగి మంటల్లో పశువుల పేడతో చేసిన పిడకలను వాడటం మన సంప్రదాయమని, దీని ద్వారా గాలిలో ఆక్సిజన్ శాతం పెరుగుతుందన్నారు. గాలి శుద్ధి అవడంతో పాటుగా సూక్ష్మక్రిములు నశిస్తాయని తెలిపారు. సంక్రాంతి పండుగ మనకు ఎన్నో సంబరాలు మోసుకువస్తుందని, అయితే ఈ సంక్రాంతి మాత్రం మనందరికీ ఎంతో ప్రత్యేకమైనదని మల్లాది విష్ణు చెప్పారు. పింఛన్ పెంపు, ఇళ్ల నిర్మాణాలు, ఓటీఎస్, జగనన్న స్మార్ట్ టౌన్ షిప్స్ వంటి కార్యక్రమాలతో పేద, మధ్య తరగతి కుటుంబాల్లో సీఎం వైఎస్ జగనన్న రెట్టింపు ఆనందాన్ని నింపారని తెలిపారు. ప్రభుత్వం ఇస్తోన్న ఈ వరాలు చూసి తట్టుకోలేక రాష్ట్రంలోని ప్రతిపక్షాలు కుట్ర రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలను కులాలు, మతాలు, ప్రాంతాలుగా చీల్చే ప్రయత్నాలు చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎవరెన్ని కుట్రలు పన్నినా.. వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్నన్ని రోజులూ మన లోగిళ్లలో ప్రతి రోజూ సంక్రాంతి ఉంటుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో 29 వ డివిజన్ వైసీపీ కార్పొరేటర్ కొంగితల లక్ష్మిపతి, నాయకులు బంకా భాస్కర్, వెన్నం రత్నారావు, దమ్మాల మల్లిఖార్జున, చల్లా సుధాకర్, పిల్లి కృష్ణవేణి, లక్ష్మి, వైసీపీ శ్రేణులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## సకల సేవల వేదిక డాక్టర్ బి.వి.రమణ

### నిస్వార్థ సేవ లో మమేకం

కావలి,జనవరి14 ప్రజాపాలన ప్రతినిధి : వృత్తి పరంగా సమాజానికి ఉత్తమ పౌరులను అందించే ఉపాధ్యాయుడైనా ప్రవృత్తి గా సామాజిక సేవలో తరించిన వ్యక్తి డాక్టర్ బి.వి.రమణ. ఉద్యోగానికి జీతానికి పరిమితం కాలేదు. సమాజం లో నిర్లక్ష్యం కు గురైన ప్రతి మూలాలను ఆయన స్పృశిస్తూ మనిషి గా తన వంతు పాత్ర పోషించారు, పోషిస్తున్నారు.అది ఎంత అనే కొలమానం తో కొలవలేని విధంగా. పేద బలహీన వర్గాల పిల్లలకు విద్య వైపు చైతన్యం కలిగిస్తూనే మరో వైపు వారికి కావాల్సిన మౌలిక సదుపాయాల కల్పన లో తన జీవితం అంకితం చేశారు. దీంతో పాటు పర్యావరణం, సామాజిక రుగ్మతల పై సున్నితంగా ధ్వజమెత్తి అందరిలోనూ తాము చేస్తున్నదేమిటి, చేయాల్సింది ఏమిటి అన్న అంశంపై అవగాహన కల్పించేందుకు బి.వి.రమణ చేసి న ప్రయత్నాలకు మంచి ఫలితాలే దక్కాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే సమాజాన్ని సత్ మార్గం లో నిలిపే ప్రయత్నం లో ఆయన చేపట్టిన ఆధ్యాత్మిక యాత్ర ఎన్నో జీవితాలలో వెలుగులు నింపింది. సద్గురు సాయినాథ్ మార్గదర్శనం లో ఎన్నో జీవితాలకు బంగారు బాట వేసిన ఘనత రమణదే. ఈ క్రమంలో ఆయనకు ఉపాధ్యాయుడిగా, సామాజిక సేవకుడిగా లభించిన ప్రశంసలు, అవార్డు లు అన్నీ ఇన్నీ కావు. ప్రభుత్వ పరంగా ఉభయ తెలుగు రాష్ట్రాల లో ని పలు సామాజిక సాంస్కృతిక సంస్థ లు చేసి న సత్కారాలు కోకొల్లలు. భగవంతుడు ఇచ్చిన మానవ జీవితాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న తపనే తనను ఈ బాటలో పయనింప చేస్తున్నదని సాయినాథుని ఆశీస్సులతో శరీరంలో ఓపిక ఉన్నంతవరకు తాను ఈ బాటలో సేవలు అందిస్తుంటానని, ఈ క్రమంలో తనకు అండగా నిలిచిన సహధర్మచారిణి సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు సర్వజనులకు అందచేస్తూ డాక్టర్ బి.వి.రమణ తన భవిష్యత్తు సేవా జీవిత విశేషాలు తెలిపారు..

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అంబటి రాంబాబు



రాజుపాలెం: ప్రజాపాలన :మండల పరిధిలోని అనుపాలెం గ్రామంలో కొండలపై వెంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి తిరుణాళ్ల వేడుకల్లో శాసనసభ్యులు అంబటి రాంబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేశారు. అనంతరం యాదవ సంఘం ఏర్పాటు చేసిన ప్రభ కు పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంబటి మాట్లాడుతూ వివాదాలు లేకుండా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభ. నాయుడు సంఘం వేదిక వద్ద వంగవీటి రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ వేడుకల్లో కన్వీనర్ ఏపూరి శ్రీనివారరావు,, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,బాసులింగారెడ్డి, తెలుకుట్ల చంద్రమౌళి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సర్పంచులు అంచుల రామాంజనేయులు, పులిబండ్ల అశోక్, తోట తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్బంగా వాలంటీర్లకు స్వీట్ ప్యాకెట్లు అందించిన జడ్పీటీసీ, కారంపూడి సర్పంచ్



కారంపూడి.. జనవరి14 ప్రజాపాలన... ప్రతినిధి :సంక్రాంతి పార్వదినాన్ని పురస్కరించుకొని మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి అయన సోదరుడు పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి లు సచివాలయ వాలంటీర్లు, వైఎస్ఆర్ సీపీ నాయకులకు స్వీట్ ప్యాకెట్లను పంపించటం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో జడ్పీటీసీ షేక్. షఫీ, కారంపూడి సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్ లు ఎమ్మెల్యే పంపించిన స్వీట్ బాక్సును వాలంటీర్లకు అందజేసారు. ఈ సందర్భంగా ప్రతిఒక్కరూ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఈ కార్యక్రమన్ని చేపట్టినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు పాతూరి. రామిరెడ్డి, ఎంపిటీసీలు షేక్. ఆరిఫ్, పేటసన్నేగండ్ల వైసీపీ నాయకులు జవ్వాజి. వెంకటేశ్వర్లు, వేముల. లింగయ్య, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేజెండ్ల అన్నపూర్ణమ్మ ని పరామర్శించిన మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య



నందిగామ 14జనవరి ప్రజాపాలన ప్రతినిది :పట్టణంలో శ్రీరామ్ నగర్ నందు ఇటీవల కాలంలో విజయవాడ హాస్పిటల్ నందు మోకాలు శాస్త్రచికిత్సజరిగి చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న వేజెండ్ల అన్నపూర్ణమ్మ నిమాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యశుక్రవా రం వారి స్వగృహంలో కలుసుకొని పరామర్శించిఆ రోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్య క్రమములో తెదేపా నేతలు పాల్గొన్నారు.

# పేటసన్నేగండ్ల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న శ్రీచక్ర సిమెంట్స్

కారంపూడి... జనవరి14.. ప్రజాపాలన.. ప్రతినిధి :ఒక పక్క నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తూ మరో పక్క గ్రామ అభివృద్ధికి మేమున్నామని అని భరోసా ఇస్తూ పని చేసే కార్మికులని కంటికి రెప్పలా కాపాడుకుంటూ పల్నాడు ప్రజల మన్ననలు పొందుతుంది శ్రీ చక్ర సిమెంట్స్. గుంటూరు జిల్లా కారంపూడి మండలం పేటసన్నేగండ్ల గ్రామ పరిధిలో గల నరసింహపురి కాలనీలో దీనిని స్థాపించారు శ్రీ చక్ర సిమెంట్స్ చైర్మన్ గా ఎన్. కృష్ణమోహన్, మేనేజింగ్ డైరెక్టర్ గా కే.విజయ్ కుమార్ వ్యవహరిస్తున్నారు. ఎక్కడ కష్టం వచ్చిన మేమున్నాం అంటూ భరోసా ఇస్తూ పేటసన్నేగండ్ల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుంది శ్రీ చక్ర యాజమాన్యం. సింగరెట్ల నుగాలి కాలనీ అస్తవ్యస్తంగా ఉంది చినుకు పడితే నడవటానికి వీలు లేకుండా ఉండటంతో ఆ ప్రాంత వాసుల అభ్యర్థన మేరకు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ యాక్టివిటీస్ ద్వారా 5 లక్షల వ్యయంతో సీసీ రోడ్డును ఏర్పాటు చేసి ఇటీవలనే సమస్యను పరిష్కరించారు. అలాగే గ్రామ అభివృద్ధికి కూడా శ్రీచక్ర సిమెంట్స్ చైర్మన్ ఎన్. కృష్ణ మోహన్, మేనేజింగ్ డైరెక్టర్ కే.విజయ్ కుమార్ లు కూడా ఎంతగానో కృషి చేస్తున్నారు. పేటసన్నేగండ్ల గ్రామంలో గతంలో గ్రామస్తులకు నీటి సమస్య నీవరించాలనే ఉద్దేశంతో వాటర్ ట్యాంక్ స్వచ్ఛమైన నీటిని అందించాలనే ఉద్దేశంతో మినరల్ వాటర్ ప్లాంట్, గ్రామంలో పలుప్రాంతాల్లో సీసీ రోడ్లు అలాగే అస్తవ్యాస్తంగా ఉన్న ఏరియాలలో డ్రైనేజీ ఏర్పాటు వంటి కార్యక్రమలు శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యం చేపట్టటం జరిగింది. అంతేకాకుండా గ్రామంలో నిర్మించిన చర్చి నిర్మాణానికి కూడా





తన వంతు సహాయంగా శ్రీ చక్ర యాజమాన్యం సిమెంట్ ను అందించటం జరిగింది. సేవ కార్యక్రమలు చేయటంలో కూడా శ్రీచక్ర యాజమాన్యం ముందుంటుందన్న విషయం అక్షర సత్యంగా చెప్పవచ్చు. గ్రామ అభివృద్ధే కాకుండా దైవ భక్తి కూడా యాజమాన్యనికి ఎంతగానో ఉంది. సింగరెట్ల నరసింహస్వామి దేవాలయం వద్ద ప్రతి శనివారం జరిగే అన్నదానం కార్యక్రమనికి నెలకు రెండు కింటలు చప్పున బియ్యన్ని శ్రీచక్ర సిమెంట్స్ అందిస్తుంది. ప్రతి యేటా జరిగే నరసింహస్వామి ఉత్సవాల ఏర్పాట్లకు కూడా సుమారు రెండు లక్షల రూపాయలు శ్రీచక్ర సిమెంట్స్ అందిస్తుంది. అంతేకాకుండా నరసింహస్వామి గుడి వద్ద కల్యాణ మండపాన్ని కూడా ఏర్పాటు చేశారు. శ్రీ చక్ర సౌజన్యంతోనే నరసింహస్వామి గుడికి విద్యుత్ సౌకర్యం కల్పించటం జరిగింది. దేవాలయానికి వెళ్లే ప్రధాన రహదారిని కూడా సీసీ రోడ్డుగా ఏర్పాటు చేశారు. గ్రామంలో సమస్య ఉందని యాజమాన్యం దృష్టికి తీసుకువస్తే చైర్మన్ ఎన్. కృష్ణ మోహన్ , ఎండి. కే.విజయ్ కుమార్ లు వెంటనే స్పందించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తూ గ్రామఅభివృద్ధికి తోడ్పాడుతున్న శ్రీచక్ర సిమెంట్స్ యాజమాన్యన్ని గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## సంక్రాంతి పండుగ సంబరాలు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జనవరి13: , కోడి పందేలు అత్యంత ప్రజాదరణ పొందిన బాపులపాడు మండలం అంపాపురం ప్రతి యేటా మాదిరిగా భారీ సెట్టింగులు , ఈవెంట్స్ ఏర్పాటు చేశారు. గత మూడు రోజుల నుంచి వర్ష్ణుడు ప్రభావంతో కురిసిన వర్షాలు నెల చిత్తడి తయారైంది. నెల చదును చేసి మధ్యాహ్నం. నుండి సంక్రాంతి సంబరాలు ప్రారంభించేందుకు నిర్వాహకులు సన్నాహాలు చేస్తున్నారు. అకాశం మోఘవృతమై చినుకులు పడుతున్నప్పటికి జనం సంక్రాంతి సంబరాలు వీక్షించేందుకు తరలిరావటం గమనార్హం. సామాన్యుల నుంచి ఉన్నతి శ్రేణి ప్రజలు కూర్చుని చూసేందుకు ప్రత్యేక గ్యాలరీ, ఎల్ ఈ డీ తెరలు ఏర్పాటు చేశారు. ఆంధ్ర ,తెలంగాణ ,కరాటక , ఒరిస్సా రాష్ట్రాల నుంచే ఇతర దేశాల్లో స్థిరపడిన నుంచి ప్రవాసాంధ్రులు తరలివస్తారు.

## గన్నవరం ఎయిర్పోర్ట్ కి మెగాస్టార్ చిరంజీవి రాక




గన్నవరం, ప్రజాపాలన ప్రతినిధి జనవరి13: హైదరాబాద్ బేగంపేట నుంచి విమానాశ్రయం నుంచి ప్రత్యేక విమానంలో గన్నవరం విమానాశ్రయం చేరుకుని రోడ్డు మార్గంలో మెగా ఇంజనీర్ ఎం.డి పి వి కృష్ణారెడ్డి నివాసానికి వెళ్లి అక్కడి నుంచి రోడ్డు మార్గానగుడ్లవల్లేరు మండలం డోకిపర్రు గ్రామంలోని.సంక్రాంతి పండుగ సందర్భంగా గోదాదేవి కల్యాణానికి హాజరైందకు వచ్చారు.

# ఫ్లష్ అకాడమీ లో మహిళలకు చేయూత

## ఫ్లష్ అకాడమీ మహిళలకు సర్టిఫికేట్ల ప్రధానం

## మహిళా సాధికారత లక్ష్యంగా ఫ్లష్ అకాడమీ ముందడుగు

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి : మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని మహిళా సాధికారతే లక్ష్యంగా మహిళలకు చేయూతనిస్తున్నామని ఫ్లష్ అకాడమీ నిర్వాహకులు సంతోషి శ్రీకర్ తెలిపారు.



బందరురోడ్డులోని జేడ్ సూట్ హెూటల్ నందు ఫ్లష్ అకాడమీ ఆధ్వర్యంలో శిక్షణ కోర్సులలో ప్రావీణ్యం పొందిన మహిళలకు ధ్రువపత్రాలను( సర్టిఫికేట్లు) ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సంతోషి శ్రీకర్ మాట్లాడుతూ తమ అకాడమీ లో మహిళలకు మేకప్, హెయిర్ స్టైల్, బ్యూటీషియన్ కోర్స్, శారి డ్రాపింగ్ వంటి వాటికి శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ శిక్షణలో భాగంగానే విజయవాడలో ఈ నెల 8నుంచి 12 వరకు మహిళలకు శిక్షణా తరగతులు నిర్వహించి ధృవ పత్రాలను అందజేసిన్నట్లు పేర్కొన్నారు.మహిళలు ధైర్యంగా నిలబడటానికి, స్వతంత్రంగా తమ కాళ్ల మీద తాము నిలబడటానికి, ఉపాధి కల్పించాడానికి ఫ్లష్ అకాడమి ఎంతగానో సహాయం చేస్తుందని వెల్లడించారు.ఫ్లష్ అకాడమీ లో చాలామంది మహిళలు ఈ శిక్షణలను నేర్చుకుని మలేషియా, సింగపూర్, యు.ఎస్.ఏ, లండన్, దుబాయ్, కెనడా, ఇండియాలో చాలా చోట్ల దేశ విదేశాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకుని స్వతంత్రంగా బ్రతుకుతున్నారని, తెలిపారు.తమ అకాడమీలో గత 9సంవత్సరాలుగా 28 బ్యాచ్ లకు 2వేల మంది అభ్యర్థులకు పైగా వివిధ భాగాలలో శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. తమ అకాడమి ద్వారా శిక్షణ పొందిన మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా కృషిచేస్తున్నట్లు వివరించారు.తదనంతరం ఫ్లష్ అకాడమీ శిక్షణా మహిళలు ర్యాంప్ వాక్ తో అలరించారు.కార్యక్రమంలో ఆర్టిస్ట్ ప్రసాద్ బాబు, శ్రీకర్, పావని, మీనా, అకాడమి సంస్థ సభ్యులు, పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| టి.రాంబాబు | శేర్లింగంపల్లి | 6301925113 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీంపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


# సకల సేవల వేదిక డాక్టర్ బి.వి.రమణ

## నిస్వార్థ సేవ లో మమేకం

కావలి,జనవరి14 ప్రజాపాలన ప్రతినిధి : వృత్తి పరంగా సమాజానికి ఉత్తమ పౌరులను అందించే ఉపాధ్యాయుడైనా ప్రవృత్తి గా సామాజిక సేవలో తరించిన వ్యక్తి డాక్టర్ బి.వి.రమణ.ఉద్యోగానికి జీతానికి పరిమితం కాలేదు. సమాజం లో నిర్లక్ష్యం కు గురైన ప్రతి మూలాలను ఆయన స్పృశిస్తూ మనిషి గా తన వంతు పాత్ర పోషించారు, పోషిస్తున్నారు.అది ఎంత అనే కొలమానం తో కొలవలేని విధంగా. పేద బలహీన వర్గాల పిల్లలకు విద్య వైపు చైతన్యం కలిగిస్తూనే మరో వైపు వారికి కావాల్సిన మౌళిక సదుపాయాల కల్పన లో తన జీవితం అంకితం చేశారు. దీంతో పాటు పర్యావరణం, సామాజిక రుగ్మతల పై సున్నితంగా ధ్వజమెత్తి అందరిలోనూ తాము చేస్తున్నదేమిటి, చేయాల్సింది ఏమిటి అన్న అంశంపై అవగాహన కల్పించేందుకు బి.వి.రమణ చేసి న ప్రయత్నాలకు మంచి ఫలితాలే దక్కాయి. ఇవన్నీ ఒక ఎత్తైతే సమాజాన్ని సత్ మార్గం లో నిలిపే ప్రయత్నం లో ఆయన చేపట్టిన ఆధ్యాత్మిక యాత్ర ఎన్నో జీవితాలలో వెలుగులు నింపింది. సద్గురు సాయినాథ్ మార్గదర్శనం లో ఎన్నో జీవితాలకు బంగారు బాట వేసిన ఘనత రమణదే.ఈ క్రమంలో ఆయనకు ఉపాధ్యాయుడిగా, సామాజిక సేవకుడిగా లభించిన ప్రశంసలు, అవార్డు లు అన్నీ ఇన్నీ కావు. ప్రభుత్వ పరంగా ఉభయ తెలుగు రాష్ట్రాల లో ని పలు సామాజిక సాంస్కృతిక సంస్థ లు చేసి న సత్కారాలు కోకొల్లలు. భగవంతుడు ఇచ్చిన మానవ జీవితాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న తపనే తనను ఈ బాటలో పయనింప చేస్తున్నదని సాయినాథుని ఆశీస్సులతో శరీరంలో ఓపిక ఉన్నంతవరకు తాను ఈ బాటలో సేవలు అందిస్తుంటానని, ఈ క్రమంలో తనకు అండగా నిలిచిన సహధర్మచారిణి సహకారం మరువలేనిదని పేర్కొన్నారు.నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు సర్వజనులకు అందచేస్తూ డాక్టర్ బి.వి.రమణ తన భవిష్యత్తు సేవా జీవిత విశేషాలు తెలిపారు..

## ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే అంబటి రాంబాబు

రాజుపాలెం : ప్రజాపాలన :మండల పరిధిలోని అనుపాలెం గ్రామంలో కొండలపై వేంచేసి ఉన్న శ్రీ ముత్యాలమ్మ తల్లి తిరుణాళ్ల వేడుకల్లో శాసనసభ్యులు అంబటి రాంబాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేశారు.అనంతరం యాదవ సంఘం ఏర్పాటు చేసిన ప్రభ కు పూజలు చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంబటి మాట్లాడుతూ వివాదాలు లేకుండా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని సూచించారు. నూర్ భాషా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభ.నాయుడు సంఘం వేదిక వద్ద వంగవీటి రంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ వేడుకల్లో కన్వీనర్ ఏపూరి శ్రీనివారరావు,, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి,బాసులింగారెడ్డి, తెలుకుట్ల చంద్రమౌళి, దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, సర్పంచులు అంచుల రామాంజనేయులు, పులిబండ్ల అశోక్, తోట తదితరులు పాల్గొన్నారు.

## కారంపూడి లో పల్నాడు చరిత్ర చిత్రకళ మ్యూజియం



కారంపూడి... జనవరి14...ప్రజాపాలన... ప్రతినిధి :పట్టణంలో గురువారం శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవస్థానం లో "పల్నాటి చరిత్ర చిత్రకళా మ్యూజియం"" ఏర్పాటుకై పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు అసలు పల్నాడు చరిత్ర అంటే ఏమిటీ.. మన పల్నాటి యుద్ధం ఎలా జరిగింది, ఎందుకు జరిగింది అని భావితరాల వారు తెలుసుకునే విధంగా ఈ మ్యూజియంని ఏర్పాటు చేస్తున్నామని వారు తెలియజేశారు పల్నాడు చిత్ర కల మ్యూజియం చిత్రకారుడు మాట్లాడుతూ ముఖ్యంగా దీనికి సహాయ సహకారలు అందిస్తున్న మాచర్ల శాసనసభ్యులు ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి మరియు కారంపూడి మండల ప్రజలకు నేను ఎంతో రుణపడి ఉంటానని చిత్రకారుడు "పల్లా. నాగార్జున తెలిపారు. ఈ కార్యక్రమంలో కారంపూడి మండల పెద్దలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## సంక్రాంతి సందర్బంగా వాలంటీర్లకు స్వీట్ ప్యాకెట్లు అందించిన జడ్పీటీసీ, కారంపూడి సర్పంచ్

కారంపూడి.. జనవరి14 ప్రజాపాలన... ప్రతినిధి :సంక్రాంతి పార్వదినాన్ని పురస్కరించుకొని మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి అయన



సోదరుడు పిన్నెల్లి. వెంకటరామిరెడ్డి లు సచివాలయ వాలంటీర్లు, వైఎస్ఆర్ సీపీ నాయకులకు స్వీట్ ప్యాకెట్లను పంపించటం జరిగింది. ఈ సందర్బంగా స్థానిక పంచాయతీ కార్యాలయంలో జడ్పీటీసీ షేక్. షఫీ, కారంపూడి సర్పంచ్ రామావత్. ప్రమీలభాయి తేజానాయక్ లు ఎమ్మెల్యే పంపించిన స్వీట్ బాక్సను వాలంటీర్లకు అందజేసారు. ఈ సందర్బంగా ప్రతిఒక్కరూ పండుగను ఆనందంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే ఈ కార్యక్రమన్ని చేపట్టినట్లు తెలుస్తుంది. ఈ సందర్బంగా అందరికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు పాతూరి. రామిరెడ్డి, ఎంపిటీసీలు షేక్. ఆరిఫ్, పేటసన్నేగండ్ల వైసీపీ నాయకులు జవ్వాజి. వెంకటేశ్వర్లు, వేముల. లింగయ్య, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## వేజెండ్ల అన్నపూర్ణమ్మ ని పరామర్శించిన మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య

నందిగామ 14జనవరి ప్రజాపాలన ప్రతినిది :పట్టణంలో శ్రీరామ్ నగర్ నందు ఇటీవల కాలంలో విజయవాడ హాస్పిటల్ నందు మోకాలు శాస్త్రచికిత్సజరిగి



చికిత్స అనంతరం ఇంటికి చేరుకున్న వేజెండ్ల అన్నపూర్ణమ్మ నిమాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్యశుక్రవా రం వారి స్వగృహంలో కలుసుకొని పరామర్శించిఆ ర్యోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు.ఈ కార్య క్రమములో తెదేపా నేతలు పాల్గొన్నారు.

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## మా సంస్కృతి

మా సంస్కృతి భారతీయ సంస్కృతి. అది హిందూ సంస్కృతిలో భాగంగా చూడబడుతున్నది. మా సంస్కృతిలో సింధు నాగరికథా కాలంనాటి ఆనవాల్లు కూడా కనపడతాయి. మాతృస్వామిక సంస్కృతి ప్రాధాన్యత కనపడుతుంది. కంచె ఐలయ్య సంస్కృతి గురించి 'నేను హిందువునెట్లయిత' అనే పుస్తకంలో నేను హిందువును కాను అని ప్రకటించాడు. ఉత్పత్తి కులాల సంస్కృతి, సేవా కులాల సంస్కృతి, భారతీయ నిజమైన సంస్కృతి. సంస్కృతి అంటే జీవన విధానం. మా జీవన విధానంలో హిందూ సంస్కృతి అని పిలుస్తున్న పండుగలు, పబ్బాలు, ఆచారాలు కొనసాగుతున్నాయి. గతంలోలేని కొత్త దేవతలు, కొత్త పండుగలు కూడా వచ్చి చేరుతున్నాయి. అన్నీ ఒకదానిపక్కన ఒకటి కొనసాగుతూ వస్తున్నాయి. బౌద్ధ సంస్కృతి, శైవ సంస్కృతి, వైష్ణవ సంస్కృతి, బ్రాహ్మణ సంస్కృతి అన్నీ కలిసిపోయి మా జీవితంలో పెనవేసుకొని పోయాయి. పండుగల రూపంలో అవి కొనసాగడంవల్ల ఆయా పండుగలకు ప్రత్యేక వంటలు, ప్రాధాన్యతలు కూడా కొనసాగుతున్నాయి. అందువల్ల వాటిని స్థోమత ఉన్నా, లేకపోయినా ఆచరిస్తున్నారు. కొందరు ముస్లింలు కూడా ఇలాంటి పండుగల సందర్భంగా పిల్లలకోసం ఆయా ప్రత్యేక వంటకాలు చేసుకుంటారు.

ఇలా పండుగలు సామాజిక జీవన విధానంలో, సంస్కృతిలో అంతర్భాగం. ఆనందంగా, సుఖంగా వుండడానికి, తినడానికి. సుఖ సంతోషాల కోసం సంపదను ఖర్చు చేయడానికి పండుగలు వెంటది వెంట వచ్చేవి. పేద ప్రజల్లో పొదుపు ద్వారా, ఆహార సేకరణ ద్వారా మిగుల్చుకొనే మిగులు మిగలకుండా చేయడానికే పండుగల పేరిట వున్నదంతా ఖర్చు చేయడం అనే పద్ధతి జీవన విధానంలో, సంస్కృతిలో భాగంగా ప్రవేశ పెట్టబడింది. తమ కోసమే తినడం కాబట్టి ప్రజలు పండగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు.

పండగ వచ్చిందంటే మాకెంతో ఆనందం. అమ్మ పండగ వస్తే పొద్దంతా పని చేసేది. తెల్లవారకముందే లేచి మమ్మల్ని కూడా లేపి పేడ తీసుకు రమ్మనేది. అమ్మ గిన్నెలు తోమి, ఊడ్చి ఇంటిపనులు చేసి పెండతో అలుకు చల్లేది. ఇల్లు అలికేది. ఆ తరువాత స్నానం చేసి పూరీలు, బజ్జీలు, గారెలు, బెల్లబువ్వ, పాశం, మాంసం కూర వంటి ప్రత్యేక వంటకాలు చేసేది. వాటి వాసన, ఘుమ ఘుమాయించేది. ఎప్పుడు తిందామా అని వుండేది. కానీ అన్నీ చేసింతర్వాత దేవునికి పెట్టి, మొక్కిం తర్వాత మాత్రమే ఇచ్చేది.

వినాయక చవితికి శాఖాహార వంటలు. బెల్లంతో పాశం తయారు చేయడం ఆరోజు ప్రత్యేకత. నూనె వెయ్యకుండా రకరకాల ఆకులు, కాయగూరలు చేసి సాంబారులాగా వుండడం ఆనాటి ప్రత్యేక వంట. వినాయకచవితికి ఆ సాంబారులో నూనె వేయకూడదట. అందుకు ఏదో కథ చెప్పే వాళ్ళు. ప్రతి దానికి ఏదో పురాణ కథలు చెపుతుండేవాళ్ళు.

మా వూళ్లో ఏటా వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలు, బతకమ్మ, దసరా పండుగలు పెద్ద ఎత్తున జరిగేవి. సామూహిక, సామాజిక ఉత్సవాలుగా సాగేవి. ఎంతో కోలాహలంగా ఉండేవి. మేం పండగలు ఎప్పుడు వస్తాయా అని ఎదురు చూసేవాళ్లం. తల్లిదండ్రులు పిల్లలకు దసరా పండగకు కొత్త బట్టలు కుట్టించేవాళు . మా అమ్మ కూడా మా ముగ్గురికి ఒకే రకం బట్ట తీసుకొని ఆఫ్షర్ట్లు, నిక్కర్లు కుట్టించేవి. వాటిని దసరా పండుగనాడు వేసుకున్నాక మళ్లీ దీపావళికి, ఆ తరువాత సంక్రాంతికి, ఆ తరువాత శివరాత్రి, ఉగాదికి మాత్రమే వేసుకోనిచ్చే వాళ్లు. దాంతో కోపం వచ్చేది. బాధ కలిగేది. ఏడాది తరువాత మేం పెరిగి బట్టలు చిన్నగయ్యేవి. లేదా పొడుగు పెరుగుతామని పెద్ద సైజు కుట్టిస్తే కొత్తగా వున్నప్పుడు వదులుగా వుండి జారిపోయేవి. మొలదారంను నిక్కరుమీద వడిపెట్టి బిగించేవాళ్లం.

వినాయక చవితినాడు మా వూరికి తూర్పున వున్న మోతె చెరువుకు పొద్దున్నే స్నేహితులతో బయల్దేరి వెళ్లి చెరువు కట్టనుండి మెత్తటినానిన మట్టి తెచ్చి పిసికి వినాయకుని బొమ్మ తయారు చేసేవాళ్లం. వినాయకచవితి పండగను పద్మశాలీలం ప్రత్యేక ప్రాధాన్యతతో జరుపుకొనేవాళ్లం.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

# ఏడు అడుగుల వైఎస్సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం

## ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి





నరసరావుపేట. ప్రజాపాలన :వైఎస్ఆర్ విగ్రహ తొలగింపు పిరికిపంద చర్య, దుండగులను 24 గంటల్లో అరెస్ట్ చేయాలని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం జొన్నలగడ్డ గ్రామము లో రాడ్ పై ధర్నా నిర్వహించారు.

ప్రశాంతంగా ఉన్న పల్నాడు పల్లెల్లో చిచ్చు పెడుతున్న టీడీపీ.

జొన్నలగడ్డ గ్రామంలోని సోసైటి ఎదురుగా ఉన్న దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి కీ. శే. డా. వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాన్ని తొలగించిన దుండగులులి

ఈ ఘటనతో ఒక్కసారిగా జొన్నలగడ్డ గ్రామస్థులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల్లో ఆగ్రహ జ్వాలలు కట్టలు తెంచుకున్నాయి. వైఎస్ఆర్ విగ్రహ తొలగింపు విషయం తెలిసిన వెంటనే శాసనసభ్యులు శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు హుటాహుటిన జొన్నలగడ్డ గ్రామానికి చెరుకున్నారు. అప్పటికే భారిగా తరలివచ్చిన గ్రామస్థులతో కలిసి ఎమ్మెల్యే నరసరావుపేట-గుంటూరు రహదారిపై దర్నాకు దిగారు. నడిరోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. టీడీపీకి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. తొలగించిన ప్రదేశంలో వెంటేనే నిలువెత్తు వైఎస్ఆర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని, విగ్రహాన్ని ద్వంశం చేసిన వారిని 24 గంటల్లో అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టీడీపీ పిరికిపంద చర్యను తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత 15 ఏళ్లగా ప్రశాంతంగా ఉన్న పల్నాడులో ఇవాళ టీడీపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తుందని శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న చంద్రబాబు పర్యటన నేపథ్యంలో రెచ్చిపోయిన అరవింద సమేత అసుర సైన్యం వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించి తమ పైశాచికత్వాన్ని బయటపెట్టిందని మండిపడ్డారు. గ్రామంలో 9 ఏళ్ల క్రితం వైఎస్ఆర్ గారి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. పక్కనే ఎన్టీఆర్ విగ్రహం కూడా ఉన్నా.. ఇరువురు విగ్రహాలను గౌరవించుకునే సంప్రదాయం వైఎస్ఆర్సీపీ నాయకులది అయితే గ్రామాలు పచ్చగా ఉంటే చూసి ఓర్వలేని తత్వం టీడీపీది అని దుయ్యబట్టారు.సొంత మేనమామ, బావమరిది మరణిస్తే పాడే మోయకుండా శవరాజకీయాలు చేసిన చంద్రబాబు.. నిన్న మాచర్లలో ఓ కార్యకర్త అంతిమయాత్రలో పాల్గొని పాడే వోసి సింపతి పొందాలని చూశారని విమర్శించారు. శవ రాజకీయాలు చేసి లబ్ది పొందాలని చూసే ఏకైక వ్యక్తి చంద్రబాబు అని మండిపడ్డారు. స్థానిక నేతలు కూడా టికెట్టు పొందేందుకు అధిష్టానం వద్ద మెప్పు పొందేందుకు ఒకరికి నలుగురు తోడై టీడీపీని అస్తవ్యస్తం చేస్తున్నారని అన్నారు, సీటు కోసం నానా హంగామా చేస్తూ ఎక్కడ పడితే అక్కడ వివాదాలకు తెరలేపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రోజురోజుకి దిగజారి ప్రవర్తిస్తున్న టీడీపీ నేతలు పద్దతి మార్చుకోకుంటే పరిస్థితి మరోలా ఉంటుందని అన్నారు.విగ్రహాలు తొలగించే సంస్కృతి వైసీపీకి లేదన్నారు. మాకే ఈ పద్దతి తెలిసి ఉంటే ఇప్పటికిప్పుడు సంఘటనా స్థలంలో 500 మంది ఉన్నాం.. తలుచుకుంటే ఎన్టీఆర్ విగ్రహాన్ని కూడా తొలగించగలం అని తెల్చిచెప్పారు. పిరికిపంద చర్యలు చేస్తే చూస్తూ ఉరుకునేది లేదన్నారు. 24 గంటల్లో విగ్రహాన్ని తొలగించిన వారికి పట్టుకోకుంటే ఏం చేయాలో అది చేస్తాం అని హెచ్చరించారు.

డీఎస్పీకి ఆదేశాలు

లివైఎస్ఆర్ విగ్రహ తొలగింపుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే . నిందితులను వెంటేనే అరెస్ట్ చేయాలని ఆదేశించారు. గట్టి ట్రిట్ మెంట్ ఇస్తేనే విగ్రహాల జోలికి వెళ్లకుండా ఉంటారని అన్నారు. విగ్రహాల ద్వంసం అనే ఆలోచన రావాలంటేనే భయపడేలా ఉండాలని అన్నారు. 24 గంటల్లో దుండగులను పట్టుకోవాలని అన్నారు. తొలగించిన వైఎస్ ఆర్ గారి విగ్రహం ప్రదేశంలో నిలువెత్తు విగ్రహం వెంటనే ఏర్పాటు చేయాలని అన్నారు. ధర్నా నేపథ్యంలో నరసరావుపేట-గుంటూరు జాతీయరహదారిపై భారీగా ట్రాఫిక్ స్థంభించింది. పండుగ వేళ ప్రయాణికులు ఇబ్బంది పడకుండా ఉండాలనే సదుద్దేశంతోనే రొడ్డుపై నుంచి లెస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు జొన్నలగడ్డ గ్రామ నాయకులు మహిళలు పాల్గొన్నార

## భగ్గుమంటున్న ధరలు.. బావురుమంటున్న ప్రజలు



గన్నవరం,ప్రజాపాలన ప్రతినిధి జనవరి13 : బాపులపాడు మండలం రంగన్న గూడెం గ్రామంలో ఈరోజు వేకువజామున జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి పిలుపు మేరకు టీడీపీ సీనియర్ నాయకులు,సాగు నీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణా రావు ఆద్వర్యం లో జరిగిన భోగిమంటల్లో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు వ్యతిరేకంగా విడుదల చేసిన జీవో ప్రతులను తెలుగుదేశం పార్టీ శ్రేణులు దగ్ధం చేశారు.ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణా రావు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ..ప్రజలపై భారాలను మోపే జి ఓ 82,196,197,198 లను భోగిమంటల్లో తగల బెట్టడం జరిగింది అన్నారు.గత ఎన్నికలకు ముందు అనేక మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం గత రెండున్నరేళ్లుగా ప్రజలపై అనేక భారాలు మోపుతూ ఇబ్బందులకు గురిచేస్తోందని, పెట్రోల్, డీజిల్ ధరలు సవరిస్తున్నట్లు ప్రకటించి వ్యాట్ పెంచారని సగటున లీటర్ పెట్రోల్, డీజిల్ పై పెంచిన మొత్తం లో ప్రజలపై 500 కోట్లు భారం మోపారు అని అన్నారు.గతం లో ఉచితం గా అందుతున్న ఇసుక రూ.475 /- టన్ను ధర నిర్ణయించి ప్రజలనుంచి దోచుకుంటున్నారని, నాడు 5000 రూ ట్రాక్టర్ ఇసుక నేడు 50000 వేలకు పెరిగిందని, పెరిగిన విద్యుత్ చార్జీలతో 1500 కోట్లు పేద ప్రజలపై భారం మోపారని అన్నారు. అమ్మాలంటే అడవి కొనాలంటే కొరివి అన్నట్లు వుంది రాష్ట్రం లో నిత్యావసర దరల పరిస్థితి,అటు రైతులకు గిట్టుబాటు ధరలు లేవు , వినియోగదారులకు తలకు మించిన భారంగా మారుతున్నాయి అన్నారు.

## భోగి మంటల కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ కే.జె.యమ్.రెడ్డి, మాజీ కౌన్సిలర్ మస్తాన్ వలి



నరసరావుపేట. ప్రజాపాలన : స్థానిక గుంటూరు రోడ్డు నాయబ్ బజార్ పెద్ద మసీదు వద్ద ఉన్న కొండవీడు ఇ.ఎన్.టి హాస్పిటల్ ఎదురు శుక్రవారం సంక్రాంతి సంబరాలలో భాగంగా భోగిమంటలు ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో చెవి, ముక్కు, గొంతు స్పెషలిస్ట్ డాక్టర్ కె జగన్ మోహన్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ షేక్ మస్తాన్ వలి, తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ కె.జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ సంక్రాంతి సంబరాలు చేసుకుంటారని, ముఖ్యంగా ముస్లిం సోదరులు భోగిమంటల కార్యక్రమంలో పాల్గొనడం అభినందించదగ్గ విషయమన్నారు సంక్రాంతికి ముందు రోజు వచ్చే పండుగ భోగి. భోగభాగ్యాలు ఇచ్చే పర్వదినం. ఈ రోజున ప్రతిఒక్కరూ తెల్లవారు జామునే లేచి తలస్నానమాచరిస్తారని, సూర్యోదయానికి ముందే భోగి మంటలను వెలిగిస్తారని లేదా దర్శించుకుంటారని తెలిపారు.భోగి రోజు నుంచి చలిని తొలగించడం, కొత్త వాటితో నిత్యనూతన జీవితం ప్రారంభించడానికి ఓ గుర్తుగా భోగి మంటలను వెలిగిస్తారని. తెలిపారు

# ప్రజాపాలన క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి





నరసరావుపేట. ప్రజాపాలన :ప్రజాపాలన జాతీయ తెలుగు దినపత్రికను నరసరావుపేట శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , మరియు గ్రీనరీ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ చింతా కిరణ్ శుక్రవారం బోగిపండుగ సందర్భంగా 2022 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా పాలన జిల్లా ఇంచార్జ్ బ్యూరో.. నందిగం సుధీర్ బాబు,ఏపీ సెక్రటేరియట్ సూర్య దినపత్రిక బ్యూరో ఇంచార్జి బండి శివ,జర్నలిస్ట్ అప్పారావు,కందుల అనిల్, మాచర్ల ప్రజాపాలన ఇంచార్జి మధు బాబు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షంతో మిర్చి రైతు కుదేలు



గుంటూరు బ్యూరో. ప్రజాపాలన :అకాల వర్షం రైతులను కలవర పరిచింది. శుక్రవారం మండలంలో కురిసిన వర్షానికి తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఖరీఫ్ సాగు ను పూర్తి చేసుకుంటున్న రైతులకు అకాల వర్షం తీవ్ర నష్టాన్ని గురిచేసింది. సుమారు 7500 ఎకరాలలో మిరప పంటను సాగు చేసి, 6250 ఎకరాల వరి పంటలను సాగు చేశారు. ఇప్పుడిప్పుడే మిరప పంటలను కోస్తున్న తరుణంలో రైతులు ఇబ్బందులకు గురయ్యారు. ఒప్పిచర్ల, నరమలపాడు, లక్ష్మీపురం, మిర్యాల తదితర గ్రామాలలో రైతులు వరి పంటను కోతలు కోసుకొని పొలాల్లోనే ఉంచుకోగా మరికొన్ని పంట పొలాల్లో వరికంకులు ఉండటంతో వర్షం కారణంగా కంకులు రాలి పోవడానికి సిద్ధంగా రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. వేలకు వేల రూపాయలు పెట్టుబడులు పెట్టి మిర్చి పంట సాగు చేసిన రైతుల పరిస్థితి అధ్వానంగా తయారైంది. కనీసం వ్యవసాయ కూలీలకు ఇచ్చిన కోత కూలీలు వస్తాయి అనుకుంటున్న సమయంలో వర్షం నష్టాన్ని కుదిచివేయడంతో రైతన్నలు ఆందోళనకు గురవుతున్నారు. మండలంలోని పెద్దకొదమగుండ్ల, కాకానివారిపాలెం,రెండ్డిపాలెం, గాదెవారిపల్లి, కాచవరం తదితర గ్రామాలలో రైతులు మిర్చి పంటను కోసి ఆరబెట్టేందుకు కల్లాల లోనే ఉంచారు. వ్యాపారులు తక్కువ ధరకు అడుగుతారని ప్రభుత్వం గిట్టుబాటు ధర కల్పించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు....

## గవర్నమెంట్ హాస్పటల్ లో గర్భిణీ వార్డులోనీ గర్భిణీ లకు రొట్టె, పాలు, పండ్లు, పంపిణీ

బాపట్ల ప్రజాపాలన :జనసేన పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు జన్మదిన సందర్భంగా అరమళ్ళ సుజిత్ ఆధ్వర్యంలో బాపట్ల స్థానిక గవర్నమెంట్ హాస్పటల్ లో గర్భిణీ వార్డులో పాలు, రొట్టె , పండ్లు, పంపిణీ చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో ఊస ప్రసాద్ , కొట్రా మణికంఠ, కార్తీక్, తిరుమల రావు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## ఘనంగా భోగి సంబరాలు

కారంపూడి.. జనవరి14... ప్రజాపాలన... ప్రతినిధి. :మండలంలోని భోగి సందర్భంగా పలు వీధుల్లో భోగి పండగను ఘనంగా నిర్వహించారు ఉదయాన్నే భోగిమంటలతో ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ ఆనందంలో మునిగిపోయారు యువకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం భోగి మంటలు వేసి ఇంట్లో ఉన్న పాత వస్తువులను భోగి మంటల్లో వేసి ఈ సంవత్సరంలో కరోనా పారద్రోలాలని ఈ మంటలు వేస్తున్నట్లు యువకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజలు యువకులు పెద్దలు పాల్గొన్నారు.



## భారతీయ నటుడిని అంటూ చెర్రీ కొత్త పల్లవి!



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ ఆర్.ఆర్.ఆర్ చిత్రంతో పాన్ ఇండియా స్టార్ డమ్ అందుకోవాలని ఉవ్విళ్లూరుతున్న సంగతి తెలిసిందే. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఇప్పటికే చరణ్ అనుకున్నది జరిగి ఉండేది. కాకపోతే కాస్త ఆలస్యమవుతోంది. ఇక ఆర్ ఆర్ ఆర్ ప్రచారంలో భాగంగా చరణ్ ముంబై..చెన్నై..బెంగుళూరు నగరాల్ని చుట్టేసిన సంగతి తెలిసిందే. ప్రతీ ఈవెంట్లో ఎంతో తెలివిగా..బ్యాలెన్స్ డ్ గా మాట్లాడి అందర్నీ ఆకట్టుకున్నాడు. ప్రతీ మాట భవిష్యత్ ని దృష్టిలో పెట్టుకునే మాట్లాడినట్లు అనిపించింది. ఇప్పుడు ఆ విషయాన్ని ఓపెన్ గాను చెప్పేసాడు. ఇప్పటివరకూ టాలీవుడ్ నటుడిని అని చెప్పుకునే చరణ్ ఇప్పుడు భారతీయ నటుడిని అని చెప్పుకోవడం విశేషం.మనమంతా ఒకే పరిశ్రమకు చెందిన వాళ్లం. అదే భారతీయ చలన చిత్ర పరిశ్రమ..! అని ప్రస్థావిస్తూనే.. అన్ని పరిశ్రమల్ని ఒకేతాటిపైకి తీసుకొచ్చి మాట్లాడటం ఆసక్తికరం. దర్శకుడు రాజమౌళి గారు చేసిన ప్రయత్నాల కారణంగా ఇతర పరిశ్రమల ద్వారాలు తెరుచుకున్నాయి. మేము ప్రాంతీయంగా ఉండటం మానేసి ఒక పెద్ద భారతీయ చలన చిత్ర పరిశ్రమలో భాగమయ్యాం. ఇప్పుడు అన్ని అడ్డంకులు తొలగిపోయాయి. నటులు అందరికి అవకాశం వచ్చింది. అలాంటప్పుడు ఎందుకు నటించకూడదు? నేను ఏ సినిమా అయినా చేస్తాను. సినిమా అనేది ఎన్ని భాషల్లోనైనా రిలీజ్ అవుతుంది. ఎన్ని అడ్డంకులున్నా తొలగిస్తుంది అని అన్నారు. ఇక చరణ్ లైనప్ చూస్తే వరుసగా అన్నీన్ని పాన్ ఇండియా కేటగిరిలోనే ప్లాన్ చేస్తున్న విషయం అర్ధమవుతోంది. ప్రస్తుతం దేశం గర్వించదగ్గ దర్శకుడు శంకర దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతోంది. ఆర్.సి 16 వర్కింగ్ టైటిల్ తో రూపొందుతోంది. ఇది పాన్ ఇండియా సినిమా. అలాగే యువ దర్శకుడు గౌతమ్ తిన్ననూరితో ఓ సినిమా కమిట్ అయ్యాడు. ఈ యంగ్ మేకర్ కంటెంట్ కూడా యూనివర్శల్ అప్పీల్ తీసుకొస్తుంది. జెర్సీ సినిమాతో ఇండియా వైడ్ మంచి దర్శకుడిగా పేరు సంపాదించాడు. ఇప్పుడు జెర్సీని బాలీవుడ్ లోనూ రీమేక్ చేస్తున్నారు. కేజీఎఫ్ దర్శకుడు ప్రశాంత్ నీల్ తోనూ ఓ ప్రాజెక్టు చర్చల్లో ఉన్న సంగతి తెలిసిందే.

## 15 మిలియన్ ఫాలోవర్స్ తో ఒకే ఒక్కడు గా అల్లు అర్జున్!




టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు అల్లు అర్జున్. స్టైలిష్ స్టార్ నుండి ఐకాన్ స్టార్ గా ఎంతో క్రేజ్ సొంతం చేసుకున్న ఈ హీరో సోషల్ మీడియా లో విపరీతమైన ఫాలోయింగ్ ను కలిగి ఉన్నారు అనడం లో ఎలాంటి సందేహం లేదు. ఇన్ స్టాగ్రామ్ లో బన్నీ కి తాజాగా 15 మిలియన్ ఫాలోవర్స్ రావడం విశేషం. ఇప్పటి వరకు సౌత్ నుండి ఈ రేంజ్ ఫాలోయింగ్ సాధించిన హీరోలలో అల్లు అర్జున్ ఒకే ఒక్కడు అని చెప్పాలి. 15 మిలియన్ ఫాలోవర్స్ కి తాజాగా అల్లు అర్జున్ ఒక స్పెషల్ పోస్టర్ తో థాంక్స్ తెలిపారు. అంతేకాక అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగింది. పుష్ప ది రైజ్ చిత్రం తో పాన్ ఇండియా తరహా లో భారీ బ్లాక్ బస్టర్ సాధించిన ఈ హీరో, పుష్ప ది రూల్ చిత్రం షూటింగ్ లో త్వరలో పాల్గొననున్నారు. త్వరలో ఈ చిత్రం షూటింగ్ మొదలు కానుంది.

## అశోక్ గల్లా 'హీరో' కు తాత - మేనమామల ప్రశంసలు..!




సూపర్ స్టార్ కృష్ణ మనవడు మహేష్ బాబు మేనల్లుడు మరియు గుంటూరు ఎంపీ జయదేవ్ గల్లా కుమారుడు అశోక్ హీరోగా ఇండస్ట్రీలో అడుగుపెడుతున్న సంగతి తెలిసిందే. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో "హీరో" అనే టైటిల్ తో తెరకెక్కిన ఈ చిత్రాన్ని సంక్రాంతి కానుకగా రేపు శనివారం జనవరి 15 న విడుదల చేయనున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ - ట్రైలర్ - సాంగ్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. తాజాగా 'హీరో' సినిమా చూసిన మహేష్ బాబు - కృష్ణ వీడియోల ద్వారా తన స్పందన తెలియజేశారు. మహేష్ మాట్లాడుతూ.. "హీరో సినిమా చూశాను. నాకైతే విపరీతంగా నచ్చేసింది. కష్టపడితే మంచి ప్రతిఫలం వస్తుందని నేనెప్పుడూ నమ్ముతాను. అశోక్ చాలా బాగా నటించాడు. ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డాడు.. ఆ కష్టం తెర మీద కనిపిస్తుంది. నాన్న గారికి సంక్రాంతి చాలా కలిసొచ్చింది.. ఆయన నటించిన సినిమాలు చాలా వరకు సంక్రాంతికి రిలీజ్ అయ్యి హిట్టు అందుకున్నాయి. అదే సెంటిమెంట్ నాక్కూడా కలిసి వచ్చింది. ఒక్కడు - సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు - సరిలేరు నీకెవ్వరూ ఇవన్నీ బ్లాక్ బస్టర్స్ అయ్యాయి. ఈ సంక్రాంతికి మా ఫ్యామిలీ నుంచి మరో హీరో పరిచయమవుతున్నాడు. నాన్నగారి అభిమానులు నా అభిమానులు అశోక్ ని సపోర్ట్ చేస్తారని.. 'హీరో' సినిమా పెద్ద హిట్ చేస్తారని కోరుకుంటున్నాను. అశోక్ మరియు శ్రీరామ్ ఆదిత్యతో పాటు మొత్తం చిత్ర బృందానికి అభినందనలు తెలుపుతున్నాను" అని పేర్కొన్నారు.అలానే కృష్ణ మాట్లాడుతూ.. "అశోక్ గల్లా హీరోగా తెరకెక్కిన చిత్రం జనవరి 15న విడుదలవుతోంది. నేను సినిమా చూసాను. నాకు ఎక్కడా బోర్ అనిపించలేదు. సబ్జెక్ట్ లో నావల్టీ ఉంది. ఇది వరకు ఇలాంటి సబ్జెక్ట్స్ రాలేదు. ఎక్కడా బోర్ కొట్టకుండా చాలా బాగా తీశారు. ఈ సినిమా తప్పకుండా విజయం సాధిస్తుందని ఆశిస్తున్నాను. నా అభిమానులు మరియు మహేష్ ఫ్యాన్స్ సినిమా చూసి అశోక్ గల్లా మంచి ఆర్టిస్ట్ అయ్యేలా ప్రోత్సహించవలసిందిగా కోరుతున్నాను. తెలుగు ప్రేక్షకులకు సంక్రాంతి శుభాకాంక్షలు" అని అన్నారు. హీరోగా లాంచ్ అవుతున్న గల్లా అశోక్ కి.. సినిమా విడుదల ముందు మేనమామ మరియు తాత ఆశీస్సులతో పాటు మద్దతు లభించింది. ఈ వీడియోలతో సూపర్ స్టార్ ఫ్యాన్స్ సపోర్ట్ లభించే అవకాశం ఉంది. మరి రేపు రిలీజ్ అయ్యే ఈ సినిమా ఎలాంటి విజయాన్ని అందుకుంటుందో చూడాలి. కాగా "హీరో" చిత్రంలో అశోక్ సరసన నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించింది. జగపతిబాబు - నరేష్ కీలక పాత్రలు పోషించారు. అమర్ రాజా మీడియా ఎంటర్టైన్మెంట్ పతాకంపై పద్మావతి గల్లా ఈ చిత్రాన్ని నిర్మించారు.


## సుకుమార్ కు ఊహించని ఆఫర్



లెక్కల మాస్టారు సుకుమార్ లెక్కలు వేసుకుని మరీ చేసిన మూవీ పుష్ప ది రైజ్. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన ఈ మూవీ పాన్ ఇండియా రేంజ్ లో దుమ్ము దులిపేస్తోంది. వసూళ్ల పరంగా సరికొత్త రికార్డులు సాధించడమే కాకుండా ఉత్తరాదిలో మరీ ఆశ్చర్యకరమైన రీతిలో బాక్సాఫీస్ వద్ద హల్ చల్ చేస్తోంది. ఉత్తరాదిలో పుష్పకు ఊహించని క్రేజ్ లభించడంతో దర్శకుడు సుకుమార్ చాలా హ్యాపీగా వున్నారట. ఇదే జోష్ తో ఆయన ప్రస్తుతం పుష్ప ది రూల్ పనుల్లో బిజీగా మారిపోయారని చెబుతున్నారు. ఇప్పటికే స్క్రిప్ట్ లో మార్పులకు శ్రీకారం చుట్టిన సుకుమార్ పార్ట్ 2 ని మార్చిలో పట్టాలెక్కించాలని అప్పుడే ప్లాన్ లు మొదలుపెట్టారట. ఈ మూవీ పూర్తి చేసి ఇదే ఏడాది మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ రౌడీ హీరో విజయ్ దేవరకొండతో సినిమాల్ని పూర్తి చేయాలని భవిస్తున్నారు. అందుకే పుష్ప -2ని వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని హీరో అల్లు అర్జున్ తో పాటు సుకుమార్ కూడా పక్కా ప్లాన్ ని సిద్ధం చేసుకుంటున్నారు.ఇదిలా వుంటే త్వరలోనే బాలీవుడ్ లో స్ట్రెయిట్ హిందీ మూవీని చేయాలనే ఆలోచనలో కూడా సుకుమార్ వున్నట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. తాజాగా బాలీవుడ్ మీడియాతో మాట్లాడిన సుకుమార్ పలు ఆసక్తికర విషయాల్ని వెల్లడించారు. తనకూ బాలీవుడ్ సినిమా చేయాలని వుందని అయితే అది స్క్రిప్ట్ తో పాటు తనని వెతుక్కుంటూ వచ్చే అవకాశాలని బట్టి వుంటుందని స్పష్టం చేశారు. అంతే కాకుండా మరో ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టారు. ఈ సందర్భంగా బాలీవుడ్ ఖిలాడీ హీరో అక్షయ్ కుమార్ కు తనకు మధ్య జరిగిన ఆసక్తికరమైన సంభాషణని బయటపెట్టి ఆశ్చర్యపరిచారు. పుష్ప చిత్రీకరణ సమయంలో తనకు అక్షయ్ కుమార్ ఫోన్ చేశారని నువ్వు నాతో కలిసి పని చేయాలి ముంబైకి రా అని తనకు ఆఫర్ ఇచ్చారని వెల్లడించారు. సరైన స్క్రిప్ట్ దొరికితే తప్పకుండా అక్షయ్ కుమార్ తో సినిమా చేస్తానని సుకుమార్ స్పష్టం చేశారు.

బాలీవుడ్ లో ప్రత్యేకంగా నేను ఎవరితో కలిసి పని చేయాలని అనుకోవడం లేదు. స్క్రిప్ట్ ని బట్టే హీరో ఎవరన్నది నిర్ణయించుకుంటాను. అయితే ఇప్పుడు మాత్రం అక్షయ్ కుమార్ తో కలిసి సినిమా చేయాలనుకుంటున్నాను అని తన మనసులో మాట బయటపెట్టారు సుకుమార్. ఇక ఇదే సందర్భంగా పుష్ప సీక్వెల్ గురించి ఆసక్తికరమైన విషయాల్ని వెల్లడించారు. ఇప్పుడు అల్లు అర్జున్ పాన్ ఇండియా స్టార్ గా మారిపోయాడు. ఈ చిత్రంతో అతన్ని ఆల్ ఇండియా స్థాయిలో పేరు తెచ్చిపెట్టింది. అంతే కాకుండా పార్ట్ 2 లో ఫాహద్ ఫాజిల్ పాత్ర నిడివి ఎక్కువగా వుంటుంది. ఇద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు భావోద్వేగాలు అంచనాలకు అందని స్థాయిలో వుంటాయి అని అంతా భావిస్తున్నారు. ఆ అంచనాలకు ఏ మాత్రం తీసిపోని స్థాయిలో పుష్ప -2 వుంటుంది అని క్లారిటీ ఇచ్చారు సుకుమార్.

## కార్తీ మాసీవ్ లుక్ అదిరింది




సుల్తాన్‌తో గత ఏడాది సూపర్ హిట్ చిత్రాన్ని తన ఖాతాలో వేసుకున్న కార్తి ప్రస్తుతం వరుస చిత్రాల్ని లైన్ లో పెట్టారు. సర్దార్ ఖైదీ 2.. మణిరత్నం డ్రీమ్ ప్రాజెక్ట్ పొన్నియిన్ సెల్వన్ చిత్రాల్లో నటిస్తున్నారు. వీటితో పాటు కార్తి మరో క్రేజీ ప్రాజెక్ట్ ని లైన్ లో పెట్టారు. అదే విరుమన్. ముత్యయ్య దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ ద్వారా ది గ్రేట్ డైరెక్టర్ శంకర్ ముద్దుల కూతురు అదితి శంకర్ హీరోయిన్ గా తెరంగేట్రం చేస్తున్నారు. పక్కా గ్రామీణ నేపథ్యంలో సాగే మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న ఈ మూవీని 2డీ ఎంటర్ టైన్మెంట్స్ బ్యానర్ పై హీరో సూర్య జ్యోతిక నిర్మిస్తున్నారు.సెప్టెంబర్ లో ఈ మూవీని లాంఛనంగా ప్రారంభించారు. అదితి శంకర్ నటిస్తున్న తొలి సినిమా కావడంతో ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్టే ఓ సరికొత్త కథతో ఈ మూవీని దర్శకుడు ముత్తయ్య తెరకెక్కిస్తున్నారు. ఇందులో ఊర మాస్ పాత్రలో కార్తి కనిపించబోతున్నారు. పరుత్తి వీరన్ తరువాత అదే స్థాయి మాస్ పాత్రలో కార్తి కనిపించబోతున్నారు. పొంగల్ సందర్భంగా ఈ చిత్రంలోని కార్తి లుక్ కి సంబంధించిన పోస్టర్ ని హీరో కార్తి శుక్రవారం విడుదల చేశారు.మెరున్ కలర్ షర్ట్ లైట్ కలర్ లుంగీ.. చేతిలో బరిసె ధరించి చేతికి కడియంతో.. తోలు చెప్పులు ధరించి కార్తి కనిపిస్తున్న మాసీవ్ లుక్ అదరిపోయింది. ఈ మూవీకి సంబంధించి విశేషం ఏంటంటే 14 ఏళ్ల క్రితం పరుత్తివీరన్ చిత్రీకరణ కోసం మధురై వెళ్లిన కార్తి మళ్లీ ఇన్నేళ్లకు విరుమన్ మూవీ కోసం మధురై వెళ్లడం విశేషంగా చెబుతున్నారు.ఊర మాస్ లుక్ లో కార్తి కనిపిస్తున్న ఈ మూవీ మధురై పరిసరాల్లోని ఓ గ్రామం నేపథ్యంలో సాగుతుందని తెలుస్తోంది. నిజ జీవిత సంఘటనల ఆధారంగా ఈ మూవీని తెరకెక్కిస్తున్నారని ఈ మూవీ కార్తి కెరీర్లో మరో బ్లాక్ బస్టర్ గా నిలవనుందని తమిళ ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. అతిథి శంకర్ హీరోయిన్ గా పరిచయం అవుతున్న ఈ మూవీలోని కీలక పాత్రల్లో రాజ కిరణ్ ప్రకాష్ రాజ్ ఆర్.కె. సురేష్ మనోజ్ సూరి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. యువన్ శంకర్ రాజా సంగీతం అందిస్తున్న ఈ చిత్రానికి సెల్వకుమార్ ఎస్. కె. ఛాయాగ్రహణం అందిస్తున్నారు.

## తారక్ భారీ సినిమాకి కి ఈమె ఫిక్సేనా..?

టాలీవుడ్ మాస్ అగ్ర హీరోల్లో యంగ్ టైగర్ ఎన్టీఆర్ కూడా ఒకరు. అయితే ఇప్పుడు తారక్ నటించిన లేటెస్ట్ భారీ సినిమా "రౌద్రం రణం రుధిరం" దాదాపు మూడేళ్ళ తర్వాత రిలీజ్ అవుతుంది అనుకునే లోపే మళ్ళీ బ్రేక్ పడింది. అయితే ఇక ఈ సినిమా అనంతరం తారక్ శాలి లైనప్ నే సిద్ధం చేసిన సంగతి తెలిసిందే. మరి మొదటగా తన బ్లాక్ బస్టర్ దర్శకుడు కొరటాల శివతో లార్జ్ స్కేల్ లో భారీ పాన్ ఇండియా సినిమా చేయనున్నాడు.మరి ఈ సినిమాకి మొదటి నుంచి కూడా హీరోయిన్ మరియు సంగీత దర్శకుడు ఎవరు అనే దాని పట్ల ఆసక్తి కొనసాగుతూనే ఉంది. మరి మళ్ళీ గత కొన్ని రోజులు నుంచి ఫిల్మ్ సర్కిల్స్ సహా సోషల్ మీడియా వర్గాల్లో తారక్ సరసన బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ నే ఫిక్స్ అయ్యినట్టుగా మరలా స్ట్రాంగ్ బజ్ స్టార్ట్ అయ్యింది. మరి అసలు మ్యాటర్ ఏంటో తెలియాలి అంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్

BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని
చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను
మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
— డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989